AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

www.aakshitha.com
People's voice
# అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
epaper.aakshitha.com
akshithanews akshithatelugudaily
సంపుటి : 14 సంచిక : 220 | గురువారం 11, ఏప్రిల్ 2024 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00




# అడుగంటిన 'సాగరం'

- డెడ్ స్టోరేజికి చేరువలో సాగర్, శ్రీశైలం రిజర్వాయర్లు
- సాగు అటుంచితే తాగుకు కష్టాలు
- జంట నగరాలకు పొంచి ఉన్న తాగునీటి గండం
- జీరో లెవల్ నుంచి పుట్టంగండి వద్ద పంపింగ్
- ప్రత్యామ్నాయ ఏర్పాట్లలో వాటర్ బోర్డు

8లో



సాగర్ జలాశయం అడుగంటుతుంది. తీవ్ర వర్షాభావ పరిస్థితులతో జలాశయం వట్టిపోతుంది. మండుతున్న ఎండలతో నీటి నిల్వల పరిమాణం రోజు రోజుకు తగ్గిపోతుంది. జలాశయ నీటి మట్టం తగ్గు ముఖం పడుతుండడంతో తాగు నీటి ఇక్కట్లు ఎదుర య్యే ప్రమాదం పొంచి ఉంది. తెలుగు రాష్ట్రాల్లోని వేలాది గ్రామాలకు తాగునీటిని అందించిన సాగర్ జలాశయం అడుగంటుతోంది. దీంతో నాగార్జున సాగర్ లో ప్రమాదకర స్థాయి డెడ్ స్టోరేజీకి నీటి నిల్వలు పడిపోతుండడంతో డేంజర్ బెల్స్ ను మోగిస్తోంది. సాగర్ కృష్ణా జలాలపై ఆధారపడి ఉండడంతో హైదరాబాద్ జంట నగరా లు, ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం జిల్లాలకు తాగునీటి గండం పొంచి ఉంది. తెలుగు రాష్ట్రాల వరప్రదాయినిగా ఉన్న నాగార్జునసాగర్ తీవ్ర వర్షాభావంతో వట్టి పోయింది. ఆశించిన స్థాయిలో వర్షాలు లేక సాగర్ జలాశయం అడుగంటుతుంది.



నాగార్జున సాగర్, అక్షిత ప్రతినిధి :

## భువనగిరి ఎంపి గెలుపే లక్ష్యం



**నేతలకు దిశానిర్దేశం చేసిన సిఎం రేవంత్**

భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ ముఖ్యనేతల సమావేశం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి నివాసంలో జరగగా సిఎం రేవంత్ తదితరులు పాల్గొ న్నారు. లోక్‌సభ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి విజయం కోసం చేపట్టాల్సిన కార్యాచరణ, ఎన్నికల ప్రచార కార్యక్రమాలపై నేతలకు సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు.

వివరాలు 2లో..





### పంటలు ఎండిపోవడానికి కారణం గత బీఆర్ఎస్ ప్రభుత్వమే

వార్త 2లో



### బీఆర్ఎస్‌తో కలిసి సీఎం రేవంత్ సొంత దుకాణం..

బీజేపీ ఫ్లోర్ లీడర్ ఏలేటి మహేశ్వర్ రెడ్డి

వార్త 2లో



### కెటిఆర్ పోస్ట్‌కు సమంత కామెంట్

వైరల్‌గా మారిన పోస్ట్

వార్త 2లో



### టెట్ దరఖాస్తులు 20 వరకు పొడిగింపు

వార్త 2లో

# పంటలు ఎండిపోవడానికి కారణం గత బీఆర్ఎస్ ప్రభుత్వమే

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

రైతుల పంటలు ఎండిపోవడానికి కారణం గత బీఆర్ఎస్ ప్రభుత్వ మేనని మంత్రి కొండా సురేఖ విమర్శించారు. కాంగ్రెస్ విద్యార్థి విభాగం ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో నిర్వహించిన మెదక్ పార్లమెం ట్ స్థాయి ఎన్నికల సన్నాహక సమావేవంలో ఆమె పాల్గొన్నారు. రైతుల పంటలు పండుతున్నాయంటే కారణం గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిన నాగార్జునసాగర్ సాగర్ ప్రాజెక్టుతోనే అన్నారు. రైతులతో పాటు అన్ని వర్గాల ప్రజలను బీఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసిందని ఆరోపించారు. గత కేసీఆర్ ప్రభుత్వం వాళ్ల కుటుంబం, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల కోసమే పని చేసిందన్నారు. గత ప్రభుత్వం పాలనలో పూర్తిగా విఫలమైంద న్నారు. మరోసారి మోసం చేసేందుకు కేసీఆర్ ప్రజల వద్దకు వస్తున్నారని, ఆయన మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీని అమలుచేసి తీరుతుందన్నారు.

# బీఆర్ఎస్‌తో కలిసి సీఎం రేవంత్ సొంత దుకాణం..

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీజేపీ ఫ్లోర్ లీడర్ ఏలేటి మహేశ్వర్ రెడ్డి చేసిన కామెంట్స్ ఇప్పుడు హాట్‌టాపిక్‌గా మారాయి. పార్ల మెంట్ ఎన్నికల తర్వాత రాష్ట్రంలో రాజకీయ పరిస్థితులు మారబో తున్నాయని అన్నారు. బుధవారం మీడియాతో నిర్వహించిన చిట్‌చా ట్‌లో ఆయన మాట్లాడుతూ.. 25 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో రేవంత్ రెడ్డి.. బీఆర్ఎస్‌తో చేతులు కలుపుతారంటూ సంచలన కామెంట్స్ చేశారు. బీఆర్ఎస్‌తో కలసి సొంత దుకాణం పెట్టుకో వటానికి రేవంత్ రెడీగా ఉన్నారంటూ వ్యాఖ్యలు చేశారు. ఉత్తమ్, పొంగులేటి కూడా పది మంది ఎమ్మెల్యేలతో సిద్ధంగా ఉన్నారన్నారు. మహబూబ్‌నగర్ ఎంపీ సీటు ఓడిపోతున్నామని రేవంత్ స్వయంగా ఒప్పుకున్నారని తెలిపారు. సొంత పార్టీ వాళ్ళ వలన రేవంత్ అభద్రతా భావంలో ఉన్నారన్నారు. గేట్లు ఓపెన్ చేసినా.. పట్టుమని పది మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను తెచ్చులోకపోయారని ఎద్దేవా చేశారు. బై ఎలక్షన్ అంటూ వస్తే.. ప్రజలు బీజేపీ వైపే ఉంటా రన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ 12ఎంపీ సీట్లు గెలవబోతోందని ధీమా వ్యక్తం చేశారు. భట్టి విక్రమార్కను సైడ్ చేసే ప్రయత్నం జరుగుతోందన్నారు. పీసీసీ పదవి కోసం పది మంది కాంగ్రెస్ నేతలు పోటీ పడుతున్నారన్నారు. భట్టి 9 శాతం బీ టాక్స్ లీక్ కాంగ్రెస్ వాళ్ళే ఇచ్చారని తెలిపారు. భట్టిని పక్కన పెట్టి సెకెండ్ పొజిషన్ కోసం ప్రయత్నాలు జరుగుతున్నాయని వెల్లడించారు. రెండో స్థానంలోకి వస్తే.. తర్వాత మెదటి స్థానం కోసం ప్రయత్నాలు జరుగుతాయన్నారు. చంద్రబాబు, రేవంత్ రెడ్డికి దగ్గర చాలా పోలికలున్నా యంటూ దుబయ్యబట్టారు. కాంగ్రెస్‌లో ఎల్లో, పింక్, గాంధీ కాంగ్రెస్ ఉన్నాయన్నారు. ప్రజల ఆశీర్వాదంతోనే తెలంగా ణలో బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తోందని తెలిపారు. ప్రభుత్వాన్ని కూల్చాల్సిన అవసరం బీజేపీకి లేదని ఏలేటి మహేశ్వరరెడ్డి స్పష్టం చేశారు.

# కెటిఆర్ పోస్ట్‌కు సమంత కామెంట్

## వైరల్‌గా మారిన పోస్ట్

**హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ మాజీ మంత్రి కేటీఆర్ సోషల్ మీడియాలో చాలా యాక్టీవ్‌గా ఉంటారు. రాజకీయ పరంగానే కాదు.. సామాజికంగా, అత్యవసరమైన వారి అభ్యర్థనలకు సైతం స్పందిస్తుంటారు. అయితే, తాజాగా కేటీఆర్ ఓ ఇంట్రస్టింగ్ పోస్ట్ చేశారు. ఆ పోస్ట్‌కు సినీ నటి సమంత కామెంట్ చేశారు. దాంతో ఆ పోస్ట్ కాస్తా సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. సమంత కామెంట్‌కు నెటిజన్లు సమాధానాలు ఇస్తున్నారు. తెలంగాణలో బీఆర్ఎస్ అధికారం కోల్పోయిన తరువాత కేటీఆర్.. నిత్యం ప్రజల మధ్యే ఉంటూ వస్తున్నారు. పార్లమెంట్ ఎన్నికలు సైతం ఉండటంతో నిత్యం సభలు, సమావేశాల్లో పాల్గొంటున్నారు. మరోవైపు.. అధికార పక్షం నుంచి వస్తున్న విమర్శలు, ఆరోపణలు, కేసులను ఎదుర్కొంటూ బిజీ బిజీగా గడిపేస్తున్నారు. ఈ క్రమంలో ఇన్‌స్టాగ్రామ్‌లో కేటీఆర్ ఒక పోటో షేర్ చేశారు. చుట్టూ జనాల మధ్య తాను చిరునవ్వులు చిందిస్తూ ఉన్న ఫోటోను పోస్ట్ చేశారు కేటీఆర్. ఆ ఫోటోకు క్యాప్షన్ కూడా పెట్టారు. 'జీవితం మిమ్మల్ని ఎలాంటి పరిస్థితుల్లోకి నెట్టినా.. చిరునవ్వుతో ఎదుర్కోవాలి' అంటూ క్యాప్షన్ పెట్టారు. కేటీఆర్ ఫోటోకు ఫస్ట్ కామెంట్ సమంత చేసింది. కేటీఆర్ షేర్ చేసి ఫోటోను లైక్ చేయడమే కాకుండా.. ఆ ఫోటోకు 'నమస్తే' ఎమోజీని కామెంట్‌గా పెట్టింది సమంత. దీంతో ఈ ఫోటో కాస్తా వైరల్ అయ్యింది. సమంత కామెంట్‌పై నెటిజన్లు రకరకాల కమెంట్స్, అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.

# టెట్ దరఖాస్తులు 20 వరకు పొడిగింపు

**హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :**

టీఎస్ టెట్–2024కు దరఖాస్తు చేయలేకపోయినవారికి తెలంగాణ విద్యాశాఖ గుడ్‌న్యూస్ చెప్పింది. టెట్ అప్లికేషన్ దరఖాస్తు సమర్పణ గడువును ఏప్రిల్ 20 వరకు పొడగిస్తున్నట్టు ప్రకటించింది. ఏప్రిల్ 11 నుంచి 20 వరకు అభ్యర్థులకు ఎడిట్ అప్షన్ ఇస్తున్నట్టుగా పేర్కొంది. ఈ మేరకు తెలంగాణ స్కూల్ ఎడ్యుకేషన్ కమిషనర్ సర్క్యులర్ జారీ చేశారు. మార్చి 22న ప్రకటించిన నోటిఫికేషన్ ప్రకారం ఏప్రిల్ 10 అప్లికేషన్లకు గడువు ముగియాల్సి ఉంది. మార్చి 27న మొదలైన అప్లికేషన్లు బుధవారంతో ముగియాల్సి ఉంది. చివరి రోజున అప్లికేషన్లు కూడా ఎక్కువగా రావొచ్చని అంచనాలు వేశారు. అభ్యర్థి తాకిడి ఎక్కువగా ఉండొచ్చని భావించారు. అయితే గడువు పొడగిస్తున్నట్టు తెలంగాణ విద్యాశాఖ ప్రకటించడంతో ఇప్పటికే ఆలస్యమైన అభ్యర్థులు ఊపిరిపీల్చుకున్నారు. అభ్యర్థులు తెలంగాణ గవర్నమెంట్ ఇన్ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. కాగా షెడ్యూల్ ప్రకారం మే 20 నుంచి జూన్ 3 వరకు టెట్ పరీక్షలు నిర్వహించనున్నారు. ఫలితాలు జూన్ 12న వెలువడనున్నాయి.

# కవిత కేసులో సిబిఐ ఇంటరాగేషన్

## సవాల్ చేస్తూ కవిత పిటిషన్

## 26కు వాయిదా వేసిన కోర్టు

**న్యూఢిల్లీ,అక్షిత ప్రతినిధి :**

ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో అరెస్ట్ అయి తీహార్ జైలులో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా సీబీఐ ఇంటరాగేషన్ చేయడాన్ని కవిత తరపు న్యాయవాదులు తప్పుబట్టారు. సీబీఐ ప్రశ్నించడాన్ని సవాల్ చేస్తూ ఢిల్లీ రౌజ్ అవెన్యూ కోర్టులో కవిత పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై బుధవారం కోర్టులో విచారణ జరిగింది. ఈ పిటిషన్‌పై ఈనెల 26న సీబీఐ ప్రత్యేక కోర్టులో విచారణ జరుగనుంది. ఇప్పటికే కోర్టులో వాదనల సందర్భంగా కవితను తీహార్ జైల్లో విచారించామని కోర్టుకు సీబీఐ తెలిపింది. అయితే పిటిషన్‌పై రిప్లై కాపీ ఇవ్వలేదు. దీనిపై రిప్లై ఇవ్వాల్సిన అవసరం లేదని సీబీఐ తెలిపింది. అటు కవిత తరపున రాణా, మోహిత్ రావు వాదనలు వినిపించారు. సీబీఐ తమకు రిప్లై కాపీ ఇవ్వలేదని కవిత తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. సీబీఐ విచారణపై శనివారం సాయంత్రం 5:30 గంటలకు ఆర్డర్ వచ్చిందని తెలిపారు. అయితే కవితను 6వ తేదీన మధ్యాహ్నం 12:30 గంటలకే సీబీఐ విచారించిందని చెప్పారు. ఆర్డర్ రాకుండానే సీబీఐ విచారణ జరిపిందని కవిత తరపు న్యాయవాది కోర్టుకు తెలియజేశారు. ముందుగా విచారించాలంటే మరోసారి అప్లికేషన్ దాఖలు చేయాల్సి ఉంటుందని జడ్జి సూచించారు. దీంతో 26వ తేదీన వాదనలు వినిపించేందుకు సిద్ధంగా ఉన్నామని సీబీఐ చెప్పింది. ఈ క్రమంలో ఈ కేసు తదుపరి విచారణను కోర్టు ఈనెల 26వ తేదీ మధ్యాహ్నం 12:30 గంటలకు వాయిదా వేసింది.

# భువనగిరి ఎంపి గెలుపే లక్ష్యం

## నేతలకు దిశానిర్దేశం చేసిన సిఎం రేవంత్



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ ముఖ్యనేతల సమావేశం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి నివాసంలో జరగగా సిఎం రేవంత్ తదితరులు పాల్గొన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి విజయం కోసం చేపట్టాల్సిన కార్యాచరణ, ఎన్నికల ప్రచార కార్యక్రమాలపై నేతలకు సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. ఈనెల 21న నామినేషన్ వేయనున్న నేపథ్యంలో అదే రోజు భువనగిరిలో బహిరంగ సభ నిర్వహించాలని సీఎం సూచించారు. మే తొలి వారంలో నిర్వహించే సభకు ప్రియాంకగాంధీని ఆహ్వానిస్తామని రేవం త్‌రెడ్డి తెలిపారు. గెలుపు కోసం ప్రజలను కలిసి నేరుగా ఓట్లు కోరాలని అన్నారు. ఈ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగ ఆముందుకు సాగాలన్నారు. మనం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీలను ప్రజల ముందు పెట్టాలని సూచించారు. నియోజకవర్గ ఇన్‌ఛార్జి రాజగోపాల్‌రెడ్డి, లోక్‌సభ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యతోపాటు ముఖ్యనాయకులు హాజరయ్యారు. భువనగిరిలో చామల కిరణ్‌కుమార్ రెడ్డి గెలుపు కోసం నాయకులు , కార్యకర్తలు కృషి చేయాలని సీఎం కోరారు.

# దేవుడి ఫోటోతో కాదు.. మోడీ ఫోటోతో రండి

## కరీంనగర్‌కు ఏం చేశారో వినోద్, బండి చెప్పాలి

## అంజన్న ఆశిస్సులతో 17 ఎంపి స్థానాలు మావే

## మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి



**జగిత్యాల, అక్షిత ప్రతినిధి :**

దేవుడు మీకేనా.. మాకు కాదా.., దేవాలయాలకు ఏం చేశావ్ బండి సంజయ్ అంటూ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రశ్నించారు. రాముడి పేరుతో రాజకీయాలు మానాలని అన్నారు. దేవుడు అందరికీ దేవుడేనని అన్నారు. మంగళ సూత్రాన్ని అమ్ముకున్న నీకు కోట్ల రూపాయల ఆస్తులు ఎక్కడివని నిలదీశారు. కొండగట్టు అంజన్నను లిక్కర్ రాణి మోసం చేసిందని, పెద్ద విగ్రహం పెడతామని శఠగోపం పెట్టిందన్నారు. అందుకే అంజన్న అగ్రహించాడని, బీఆర్ఎస్, బీజేపీలవి మోసపూరిత హామీలని మండిపడ్డారు. బీఆర్ఎస్, బీజేపీలవి మోసపు హామీలని పొన్నం ప్రభాకర్ దుయ్యబట్టారు. ఇకపోతే డబుల్ బెడ్రూమ్ ఇల్లు ఉన్నచోట్ల కాంగ్రెస్ ఓట్లు ఆడగదని.. ఇందిరమ్మ ఇండ్లు ఉన్నచోట బీఆర్ఎస్ ఓట్ల అడగవద్దంటూ మంత్రి పొన్నం ప్రభాకర్ సవాల్ విసిరారు. మంత్రి కొండగట్టు అంజన్నను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు పొన్నం. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని.. కాంగ్రెస్ పార్టీ వాగ్దానం ఇస్తే ఎట్టి పరిస్థితుల్లోనైనా పక్కాగా అమలు చేసి తీరుతుందని చెప్పారు. కొండగట్టు అంజన్న ఆశీస్సులతో తెలంగాణలో 17 ఎంపీ స్థానాలు గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. 10 ఏళ్లలో కేసీఆర్, వినోద్ కుమార్ కరీంనగర్ పార్లమెంటుకు ఏం చేశారో చెప్పాలని మంత్రి పొన్నం డిమాండ్ చేశారు. బండి సంజయ్ మతపరమైన అంశాలు కాకుండా ప్రజలకు ఏం చేశారో శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు. ఎన్నడూ కారులోంచి కాలు కింద పెట్టని వినోద్ కుమార్... ఇవాళ మార్నింగ్ వాక్ పేరుతో ఓటర్లను ప్రజలను మోసం చేస్తున్నారని పొన్నం విమర్శించారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావాలని, అప్పుడే పేదల కష్టాలు తీరుతాయని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కరీంనగర్ పార్లమెంటు స్థానానికి పార్టీ నిర్ణయించిన అభ్యర్థి గెలుపు కోసం అందరం కలిసి కృషి చేస్తామని చెప్పారు. కొండగట్టు అంజన్న సన్నిధి నుండే ఎన్నికల పోరును ప్రారంభిస్తున్నానని తెలిపారు. బండి సంజయ్, వినోద్ కుమార్ లు అబద్దాల ప్రచారం మానుకొని నియోజకవర్గానికి ఏం చేశారో చెప్పాలని హితవు పలికారు.బీజేపీ ఎంపీ బండి సంజయ్ పై తీవ్ర విమర్శలు చేశారు. నరేంద్రమోదీ ఫోటో పెట్టుకుని ఎన్నికలకు వెళ్ళే దమ్ముందా బండి సంజయ్? అంటూ ప్రశ్నించారు.

# రాధాకిషన్ రావుకు 12 వరకు రిమాండ్ పొడిగింపు

## ఒక్కొక్కరే బయటకు వస్తున్న బాధితులు

## షేర్లు బలవంతంగా రాయించుకున్నట్లు కేసు

**హైదరాబాద్,**

ఫోన్ ట్యాపింగ్ కేసు టాస్క్ ఫోర్స్ మాజీ డీసీపీ రాధా కిషన్ రావుకు ఈనెల 12 వరకు నాంపల్లి కోర్టు రిమాండ్ పొడిగించింది. నేటితో రాధాకిషన్ రావు కస్టడీ ముగియడంతో ఆయనను ఉదయం నాంపల్లి కోర్టులో పోలీసులు హాజరుపరిచారు. దీంతో రాధాకిషన్‌కు ఈ నెల 12 వరకు రిమాండ్ కొనసాగిస్తున్నట్ల కోర్టు తెలిపింది. జైల్‌లో లైబ్రరీకి వెళ్లేందుకు అనుమతించడం లేదని ఈ సందర్భంగా కోర్టుకు రాధా కిషన్ తెలిపారు. జైల్ సూపరింటెండెంట్‌ను కూడా కలవనీయడం లేదని ఫిర్యాదు చేశారు. దీనిపై పోలీసులను కోర్టు ప్రశ్నించింది. లైబ్రరీతో పాటు జైలు సూపరింటెండెంట్‌ను కలిసేలా అనుమతిస్తూ కోర్టు ఆదేశించింది. ఇకపోతే ఫోన్ ట్యాపింగ్ కేసులో అరెస్టు అయిన మాజీ టాస్క్ ఫోర్స్ డీసీపీ రాధా కిషన్ రావు బాధితులు ఒక్కొక్కరిగా బయటకొస్తున్నారు. 2024 ఏప్రిల్ 4 బుధవారం నాడు టాస్క్ ఫోర్స్ మాజీ డీసీపీ రాధా కిషన్ రావు పై మరో కేసు నమోదైంది. క్రియా హెల్త్ కేర్ సంస్థ డైరెక్టర్లతో కలిసి తనపై ఉన్న షేర్లు బలవంతంగా రాయించుకున్నారని చైర్మన్ వేణుమాధవ్ చెన్నుపాటి జూబ్లీహిల్స్ పోలీసులను ఆశ్రయించారు. అంతే కాక తనపై ఉన్న యాజమాన్య హక్కులను కూడా మార్పిడి చేశారని బాధితుడు పోలీసులకు తెలిపారు.

# వందరోజుల్లో రెండు వందల మంది ఆత్మహత్యలు

## రైతుల సమస్యలపై ఇదేనా కాంగ్రెస్ తీరు

## కెసిఆర్ పరామిర్శిస్తే ఎద్దేవా చేస్తారా

## ఇచ్చిన హామీలు అమలు చేయకుండా విమర్శలా


## మెదక్ ఎంపి స్థానం ఎప్పటికే బిఆర్ఎస్‌దే

## ప్రచారంలో మాజీ మంత్రి హరీష్ రావు

**సంగారెడ్డి, అక్షిత ప్రతినిధి :**



వందరోజుల పాలనలో రెండువందల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని ..ఇదేనా రైతుల సంఓఏమం కోరే పాలన అంటూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ నేత మాజీ మంత్రి హరీష్ రావు విమర్శలు చేశారు. రైతుల వద్దకు కేసీఆర్ పోయి పరామర్శిస్తే తట్టుకోలేక.. రేవంత్ రెడ్డి నోటి కొచ్చినట్టు మాట్లాడుతున్నారని విమర్శించారు. రేవంత్ రెడ్డి భాష జుగుప్సా కరంగా ఉందని, రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి ఈ విధంగా మాట్లాడడం సరికాదన్నారు. బుధవారం, పఠాన్ చెరు మండలం, రుద్రారంలోని, సిద్ది గణపతి దేవాలయ, ఆవరణలో బీఆర్ఎస్ మెదక్ లోక్ సభ ఎన్నికల ప్రచార రథాలను హరీష్ రావు, ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ మార్పు కావాలని అధికారంలోకి వచ్చి ప్రజలను మాయచేస్తోందన్నారు. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి లోకల్ కాదంటూ దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఆయన తెల్లాపూర్‌లోనే ఉంటున్నారని, అభ్యర్థి గుణగణాలు చూసి ప్రజలు ఓటేయాలని సూచించారు. పార్లమెంట్‌లో మన సమస్యలపై గళం విప్పే వాళ్లు కావాలా?.. గులాం గిరి చేసే వారు కావాలో? ప్రజలు నిర్ణయించుకోవాలని హరీష్ రావు అన్నారు. 2004 నుంచి ఇప్పటి వరకు గులాబీ జెండా మెదక్ పార్లమెంట్‌లో ఎగురుతోందన్నారు. మళ్లీ బీఆర్ఎస్ పార్టీ పార్లమెంటులో గెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎంత ఎత్తుకు లేసిందో.. అంతగా తుస్సుమనిపించిందన్నారు. వందరోజుల్లో హామీలు నెరవేరుస్తామని చెప్పినా.. ఇప్పటికీ ఎలాంటి హామీలు నెరవేరలేదని హరీష్ రావు విమర్శించారు. ఇప్పటికే పేద మహిళలకు ఫించన్లు ఇస్తామన్న రేవంత్ రెడ్డి 42 లక్షల మందికి బాకీపడ్డారన్నారు. నిరుద్యోగ భృతి, పేద మహిళలకు ఫించన్లు ఇచ్చిన తరువాతే కాంగ్రెస్ పార్టీ ఓట్లు ఆడగాలని డిమాండ్ చేశారు. కౌలు రైతులు, రైతులకు రుణమాఫీలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని హరీష్ రావు తీవ్రస్థాయిలో విమర్శించారు.పటాన్ చెరులోని రుద్రారం గ్రామ పరిధిలో గణెలిష్ గడ్డకు మనకు అచ్చొచ్చిన స్థలమని ఎంపి గెలుపు పక్కా అని బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీష్ రావు తెలిపారు. మెదక్ పార్లమెంటులో 2004 నుండి 2024 వరకు బిఆర్ఎస్ పార్టీ గెలిచిందన్నారు. కాంగ్రెస్ పాల పొంగు లెక్క అయ్యిందని, హామీలు ఇచ్చి కాంగ్రెస్ మొత్తం మరిచి పోయిందని, హామీలు అమలు చేయక ముఖం చాటేసిందని, ప్రభుత్వం వచ్చి 125 రోజులు అయినా రుణమాఫీ ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. పదివేల రూపాయలు మా అక్కా చెల్లలకు చెల్లించాకే కాంగ్రెస్ ఓటు హక్కు అడగాలని, పింఛన్లు ఇవ్వకుండా చోద్యం చూస్తున్నారని, నిరుద్యోగ భృతి మీద రోజుకో మాట మాట్లాడుతున్నారని, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అసెంబ్లీ సాక్షిగా అబద్ధం చెప్పారని దుయ్యబట్టారు. రైతులకు హామీలు ఇచ్చి మోసం చేశారని, అభయహస్తం అక్కరకు రాని హస్తం అయ్యిందని ఎద్దేవా చేశారు. కెసిఆర్ కిట్టు బంద్ అయ్యిందని, తిట్లు వచ్చాయని, వరికి 500 బోనస్ ఇవ్వలేదు అని అడిగారు. 15 వేల బోనస్ ఇస్తామని ఇప్పటివరకు ఇవ్వలేదని, భాష, సంస్కారం ఉండాలి కదా అని, వంద రోజుల కాంగ్రెస్ పాలనలో 200 మంది రైతులు చనిపోయారని, ఫేక్ వార్తలతో ఎన్నో రోజులు ఉండరని, మీలాంటి వారికి గుణపాఠం తప్పదని హరీష్ రావు హెచ్చరించారు. మొన్నటి ఎన్నికల్లో 38 వేల ఓట్ల మెజార్టీతో మహిపాల్ రెడ్డిని గెలిపించారని, పటాన్ చెరులో ఉంటారని, రేపు ఎంపిగా వెంకట్రామిరెడ్డి ఉమ్మడి మెదక్ కు సేవలు అందిస్తారని చెప్పారు. గల్లీ గల్లి తెలిసిన వ్యక్తి వెంకటా్రమిరెడ్డి అని, పార్లమెంట్ లో తెలంగాణ గళం విప్పుతాడని, ఎంతో మందికి సాయం చేశారని, వంద కోట్లతో విద్యా నిధి ఏర్పాటు చేశారని, బిజెపి నేత రఘునందన్ మంచిగా పని చేస్తే దుబ్బాకలో ఎందుకు గెలవలేదని ప్రశ్నించారు. ఎన్నో హామీలిచ్చి అమలు చేయలేదని, అందుకే రఘునందన్ ను 54 వేల ఓట్లతో ఓడించారని ఎద్దేవా చేశారు. వెంకట్రామి రెడ్డి అధికారికంగా అద్భుతమైన సేవలు అందించారని, పని చేసే కష్టపడే మనస్తత్వం ఉన్న వ్యక్తి అని హరీష్ రావు ప్రశంసించారు. టాన్ చెరు అభివృద్ధికి గళం విప్పుతారని, గళం ఎత్తేవారు కావాలా? గులాం గిరీ చేసే వారు కావాలా? అని అడిగారు.



# భువనగిరి పార్లమెంటు అభివృద్ధి సిపిఎంతోనే సాధ్యం

**– సిపిఎం అభ్యర్థి కామ్రేడ్ ఎండి జాంగిర్ ని గెలిపించండి**

**– సిపిఎం మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి**



**నాంపల్లి, అక్షిత న్యూస్:**

భువనగిరి పార్లమెంట్ పరిధిలో ఉన్న ఏడు నియోజకవర్గాల అభివృద్ధి సిపిఎం పార్టీతోనే సాధ్యమని సిపిఎం మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి అన్నారు. నాంపల్లి మండలం మేళ్ల వాయి గ్రామం సీపీఎం శాఖ సమావేశం కొమ్ము లక్ష్మయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఎం మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి హాజరై ఆయన మాట్లాడుతూ రాబోయే పార్లమెంటు ఎన్నికలలో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన అభ్యర్థులు పోటీలో ఉన్నారని అలాగే సిపిఎం నుండి ఎండి జహంగీర్ పోటీ చేస్తున్నాడని అన్నారు. గత పాలకుల పుణ్యమా అని భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం అభివృద్ధిలో ఆమడ దూరంలో ఉందని అన్నారు. పార్లమెంటులో వామపక్షాల బలం తగ్గడంతో బిజెపి కార్పొరేట్ శక్తులు గత పది సంవత్సరాల కాలం నుండి ప్రజావ్యతిరేక బిల్లులను తీసుకువచ్చి పార్లమెంట్లో ఆమోదింప చేసుకుంటున్నారని అన్నారు. దేశంలో ప్రజాస్వామ్యం అత్యంత ప్రమాదంలో పడిందని భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత భారత ప్రజల పైన ఉందన్నారు. భారత రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని కాపాడుకునేందుకు ఎర్రజెండాలు ప్రాతినిధ్యం పార్లమెంటులో ఉండాలన్నారు. భువనగిరి పార్లమెంట్ పరిధిలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నుండి ఎంతోమంది అమరవీరులు తమ ప్రాణాలను ప్రజల కోసం త్యాగం చేసి పేదలకు 10 లక్షల ఎకరాల భూమి పంచిన చరిత్ర ఎర్రజెండాకు ఉందన్నారు. అంతటి చరిత్ర కలిగిన ఎర్ర జెండాను ఆదరించి ప్రశ్నించే గొంతును పార్లమెంటుకి పంపించి ప్రజా సమస్యల పరిష్కారానికి భువనగిరి పార్లమెంటు అభివృద్ధికి తోడ్పడాలని అందుకు భువనగిరి పార్లమెంట్ సిపిఎం అభ్యర్థి ఎండి జహంగీర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓట్లు వేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కొమ్ము ముఖేష్, కె వెంకటయ్య, కుందేళ్ళ పర్వతాలు , కృష్ణ, ఎం గీత, కవిత, పాల్గొన్నారు.

## ఉపాధ్యాయురాలు ఆత్మహత్యాయత్నం



**వరంగల్, అక్షిత బ్యూరో:**

ఖానాపురం మండలం బుధరావుపేట శివారులోని మోడల్ స్కూల్లో ఉపాధ్యాయురాలు ఆత్మహత్యాయత్నం.తోటి ఉపాధ్యాయుల వేధింపుల వల్లే ఆత్మహత్యకు పాల్పడిందంటున్న బంధువులు.నర్సంపేటలోని జిల్లా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఉపాధ్యాయురాలు హారిక.

## హన్మకొండ లో ఘోర రోడ్డు ప్రమాదం

### ఇద్దరు అక్కడికక్కడే మృతి



**వరంగల్, అక్షిత బ్యూరో:**

హనుమకొండ : వడ్డేపల్లి క్రాస్ రోడ్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు మరణించారు. ఈ విషాద ఘటన బుధవారం తెల్లవారుజామున రెండు గంటల ప్రాంతంలో జరిగింది. వివరాలలోకి వెళితే కాజీపేట నుంచి హనుమకొండ వైపు బైక్ పై వస్తున్న ఇద్దరు వ్యక్తులు రెవెన్యూ కాలనీ నుండి వడ్డేపల్లి వైపు వెళుతున్న కారును ఢీకొని కింద పడిపోయారు. ఈ ప్రమాద%శీ%లో ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందగా మరో వ్యక్తి ఆస్పత్రికి తరలిస్తు%శీ%డగా మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. కాజీపేటకు చెందిన సయ్యద్ వహీద్, అశ్రఫ్ గా గుర్తించారు. ఈ ఘటనపై సుబేదారి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రైవేట్ హాస్పిటల్స్ తనిఖీ చేసిన డిప్యూటీ డీఎంహెచ్ఓ



**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె వెంకటరమణ ఆదేశాలను సార ప్రకారము డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ ప్రకాష్ బృందం ప్రైవేట్ ఆసుపత్రులను పిసిపిఎన్డిటి స్కానింగ్ సెంటర్ తనిఖీ చేయడం జరిగినది. నర్సంపేట పట్టణంలో నేడు ప్రైవేట్ హాస్పిటల్ సునై ,మమత, సంగీత ,న్యూ అమ్మ ,మల్లిక తనిఖీలు చేసినారు.జిల్లాలో ప్రైవేట్ హాస్పిటల్, స్కానింగ్ సెంటర్స్, ల్యాబ్లు వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో నమోదు చేసుకొని అనుమతి పొందిన తర్వాతనే నిర్వహించుకోవాలని తెలిపినారు.ఎవరైనా గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు చేసిన, అనవసరమైన అబార్షన్లు చేసిన, సి సెక్షన్ ఆపరేషన్లు చేసిన వారిపైన చట్టరీత్యా చర్యలు ఉంటాయని తెలిపినారు.ప్రైవేటు ఆసుపత్రిని నిర్వహించాలంటే తెలంగాణ ప్రభుత్వం క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ ఆక్ట్ ప్రకారం అన్ని అనుమతులు పొంది ఉండాలని కోరినారు.ఎవరైనా అతిక్రమించి రిజిస్ట్రేషన్ లేకుండా అనుమతులు పొందకుండా నిర్వహించినట్లయితే వారి హాస్పిటల్ సీజ్ చేయడము జరుగును మరియు చట్ట ప్రకారము చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పినారు. ఈ కార్యక్రమంలో ,మాత శిశు సంరక్షణ అధికారి డాక్టర్ ఆచార్య, డిప్యూటీ డెమో అనిల్ కుమార్ ,ఎల్.డి కంప్యూటర్ నాగరాజు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికులకు ఒంటి పూట విధులు: బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

**వరంగల్, అక్షిత బ్యూరో:**

బల్దియా లో పారిశుధ్య విధులు నిర్వహిస్తున్న సిబ్బంది కి నేటి (గురువారం)నుండి ఒక్క పూట విధులు నిర్వహిస్తారని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే నేడొక ప్రకటన లో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వేసవి కాలంలో ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో పారిశుధ్య కార్మికుల ఆరోగ్య సంరక్షణ దృష్ట్యా ఉదయం 5 గంటల నుండి మధ్యాహ్నం 1 వరకు (ఒక పూట మాత్రమే) విధులు నిర్వహించాలని ఆదేశించడం జరిగిందని, వేసవి కాలం నేపథ్యంలో పారిశుధ్య సిబ్బంది వడదెబ్బ తగలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఓరల్ రీహైడ్రేషన్ సాల్ట్ (ఓ ఆర్ ఎస్) ప్యాకెట్లను కూడా అందుబాటులో ఉంచాలని ఇప్పటికే ముఖ్య ఆరోగ్యాధికారిని ఆదేశించడం జరిగిందని కమిషనర్ తెలిపారు.



## సైదులు మరణం పాఠశాలకు తీరని లోటు




**త్రిపురారం, అక్షిత న్యూస్ :**

చెన్నైపాలెం ఉన్నత పాఠశాల భౌతికశాస్త్ర ఉపాధ్యాయుడు సామ సైదులు మరణం పాఠశాలకు తీరని లోటని చెన్నైపాలెం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమ్మడి సైదిరెడ్డి అన్నారు. గుండెపోటుతో మృతి చెందిన సైదులు చిత్ర పటానికి ఉపాధ్యాయులు, విద్యార్థిని,విద్యార్థులతో కలిసి పూలదండ వేసి నివాళులు అర్పించి మౌనం పాటించారు. నిత్యం విద్యార్థుల ఉన్నతి కోసం తాపత్రయపడే సైదులు మరణం వెల కట్టలేనిదని అన్నారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు గోపి, సైదయ్య,అంజమ్మ, మక్ల, నర్సింహాస్వామి, మాలోత్ దశరథ్ నాయక్, శ్రీదేవి, దుర్గా మల్లేశ్వరి, తీర్పమ్మ,రాము, విజయలక్మి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల ఉపాధ్యక్షులుగా మద్దెగల్ల నరసింహ నియామకం



**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

రామన్నపేట మండల తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల ప్రధాన కార్యదర్శిగా మంటి శంకర్, ఉపాధ్యక్షులుగా మద్దెగల్ల నరసింహ ను నియమిస్తూ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ ఆదేశాల మేరకు మండల అధ్యక్షులు నోముల శంకర్ బుధవారం నియామక పత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా నియామకానికి సహకరించిన ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ మండల అధ్యక్షులు నోముల శంకర్ కు కృతజ్ఞత తెలిపారు ఉద్యమకారుల ఫోరం బలోపేతానికి కృషి చేస్తామని ఉద్యమకారులకు రావలసిన హక్కుల కోసం పనిచేస్తామని వారన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎం రమేష్, భువనగిరి నియోజకవర్గ అధ్యక్షులు జోగు అంజయ్య, సీనియర్ నాయకులు బొడిగె సుదర్శన్,లింగస్వామి పాల్గొన్నారు.

### సస్పెండ్ అయిన నంగునూరు ప్రభుత్వ ఉద్యోగులు విరే....

నంగునూరు, అక్షిత ప్రతినిధి:

బిఆర్ఎస్ సమావేశానికి హాజరై న 106 ప్రభుత్వ ఉద్యోగుల లో ఐదుగురు మన నంగునూరు మండలం వారే ఎన్నికల కోడ్ ఉల్లంఘించి బిఆర్ఎస్ ఏం పి అభ్యర్థి వెంకటరామిరెడ్డి సిద్దిపేటలోని రెడ్డి ఫంక్షన్ హాల్ నిర్వహించిన సమావేశానికి హాజరైనందుకు 106 మంది ప్రభుత్వ ఉద్యోగులను ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ మను చౌదరి సస్పెండ్ చెస్తు ఉత్తర్వులను జారీ చేసిన విషయం తెలిసిందే సస్పెండ్ అయిన నంగునూరు ప్రభుత్వ ఉద్యోగులు టెక్నికల్ అసిస్టెంట్ నాగరాజ్, కంప్యూటర్ ఆపరేటర్ గణేష్, ఏపీవో ఏ.కిషన్ , సి సి శ్రీనివాస్, ఏ పి ఎం ఆంజనే టీవీయులు సస్పెండ్ అయినా లిస్టులో ఉన్నారు. ఎంతటి వారైనా ఎన్నికల కోడ్ ను ఉల్లంఘించి ప్రవర్తిస్తే చర్య తప్పదు అంటున్నారు ఎన్నికల అధికారి.

## మత్తు పదార్థాల నుండి యువతను కాపాడుకుందాం

### వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



**వరంగల్, అక్షిత బ్యూరో:**

నేటి యువతను మత్తు పదార్థాలకు బానిస కాకుండా కాపాడుకుందామని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులకు పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర యాంటీ నార్కోటిక్స్ బ్యూరో అధ్వర్యంలో గంజాయి మరియు కల్తీ కల్లు వినియోగం జరిగే అనర్థాలపై రూపోందిన వాల్ పోస్టర్‌ను వరంగల్ పోలీస్ కమిషనర్ బుధవారం అధికారులతో కల్సి అవిష్కరించారు. రాష్ట్రంలో గంజాయితో పాటు కల్తీ కల్లు వినియోగం ద్వారా వ్యక్తులతో పాటు సమాజానికి జరిగే నష్టాన్ని తెలిపే రీతి రూపోందించిన ఈ వాల్‌పోస్టర్‌లో గంజాయి, కల్తీ కల్లు విక్రయాలకు పాల్పడితే ఫిర్యాదు చేయాల్సిన టోల్ ఫ్రీ నంబర్‌తో ఈ అవగాహన పోస్టర్లను రూపోందించడం జరిగింది. ఈ సందర్బంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ గంజాయి మహమ్మారి యువతను పట్టిపీడిస్తోంది. తద్వారా వారి జీవితాలు విచ్చిన్నం కావడంతో పాటు తల్లిదండ్రులు మానసిక క్షోభకు గురైవుతున్నారని. గంజాయి నిర్మూలనకు ప్రజలందరు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మత్తు పదార్థాల విక్రయాలకు పాల్పడేవారి సమాచారాన్ని ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గొప్యంగా వుంచబడుతాయని. అధే విధంగా మత్తు పదార్థాల కట్టడి కోసం పోలీస్ అధికారులు మరింత శ్రమించించాల్సిన వుందని. గంజాయి రహిత కమిషనరేట్ మనందరి లక్ష్యమని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమములో పరిపాలన అదనపు డిసిపి రవి, ట్రైనీ ఐ.పి.ఎస్ శుభం నాగ్, వరంగల్ పోలీస్ కమిషనరేట్ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఏసిపి సైదులు, సిసిఆర్‌బి ఏసిపి డేవిడ్, యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఇన్స్‌స్పెక్టర్ సురేష్, సిసిఆర్‌బి ఇన్స్‌స్పెక్టర్లు పాల్గోన్నారు.

## కనీస మద్దతు ధరపై ధాన్యాన్ని కొనుగోలు చేయాలి...

**ధాన్యం కొనుగోలు కేంద్రాలు (ఐకేపీ, పీఏసీఎస్) పరిశీలన...**

**జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్....**





**జనగామ, అక్షిత ప్రతినిధి:**

బుధవారం నాడు, జిల్లాలోనిలింగాల ఘనపురం మండలంలోని నెల్లుట్ల, పటేల్ గూడెం, చీటూర్ ఐకేపీ కేంద్రాలు, కుందారం పీఏసీఎస్ లను అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం తేమ శాతాన్ని పరిశీలించారు. కనీస మద్దతు ధరపై ( ఏ గ్రేడ్ – రూ. 2203, కామన్ గ్రేడ్ – రూ. 2183) రైతుల నుంచి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని వివరించారు. అలాగే ధాన్యాన్ని ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు తరలించాలని, ఎటువంటి నిర్లక్ష్యం తగదని అధికారులను ఆదేశించారు. వేయింగ్ మెషీన్లు, ప్యాడీ క్లీనర్లు, గన్నీ బ్యాగులను సరైన విధంగా నిర్వహించాలన్నారు. అదే విధంగా మౌలిక సదుపాయాల గురించి ఆరా తీశారు. ధాన్యం నిల్వలకు సంబంధించి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఓపీఎంఎస్ లో ధాన్యం వివరాలను రోజువారీగా నమోదు చేయాలని తెలిపారు. ఈ పరిశీలనలో ఆయన వెంట డీసీఎస్ఓ రోజా రాణి, సివిల్ సప్లైస్ డీఎం ప్రసాద్, డిటి సీఎస్ శ్రీనివాస్, ఏపీఎంఎస్ శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఏఐసీసీ నల్గొండ పార్లమెంట్ మైనారిటీ ఇంచార్జి సలీంకు సన్మానం



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ పట్టణం అశోక్ నగర్ లతిఫియా మసీదు కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ మైనారిటీ అధ్యక్షులు ఎం.ఎ. సలింను ఏఐసీసీ నల్గొండ పార్లమెంట్ మైనారిటీ ఇంచార్జి గా నియమించిన సందర్బంగా ముస్లిం మత పెద్దలు, ముస్లిం యువత హర్షం వెక్తం చేస్తు ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్బంగా సలీమ్ మాట్లాడుతూ తనను ఎంపీక చేసిన కాంగ్రెస్ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు. రానున్న ఎంపీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘు వీర్ రెడ్డి గెలపుకు ఆహర్నిశలు కృషి చేస్తానని రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీ వచ్చేలా కష్ట పడుతనని వాగ్దానం చేసినారు, తనను ఘనంగా సన్మానించిన మస్జీద్ కమిటీ, ముస్లిం మత పెద్దలకు మరియు ముస్లిం సోదరులకు ధన్యవాదములు తెలిపారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

సంపాదకీయం...

# పర్యావరణ పరిరక్షణ..



వాతావరణ మార్పుల ప్రతికూల ప్రభావాలకు వ్యతిరేకంగా పోరాటాన్ని రాజ్యాంగంలో ప్రత్యేక ప్రాథమిక హక్కుగా, మానవ హక్కుగా సుప్రీంకోర్టు గుర్తించడం ముదావహం. పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేస్తున్న వ్యక్తులు, శక్తులు, సంస్థలకు ఈ తీర్పు ఎంతో ఊతం అందిస్తుంది. పర్యావరణవేత్తలకు సుప్రీం తీర్పు ఒక సాధనంగా ఉపయోగపడుతుంది. వాతావరణ మార్పుల వల్ల విధ్వంసం, నష్టం ప్రపంచవ్యాప్తంగా పెరిగిపోతోంది. ప్రపంచంలో రెండో అతిపెద్ద కాలుష్య దేశంగా మనదేశం ఉంది. ప్రతి భారతీయుడి జీవిత కాలంలో 5.3 సంవత్సరాలు తగ్గిపోతున్నట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ గుర్తించిం దంటే మనందరిపై ప్రభావం ఎంత ఉందో అర్థం చేసుకోవచ్చు. కార్పొరేట్ల దురాశ, పర్యావరణ అంశాలను ఏమాత్రం పట్టించుకోని కేంద్రప్రభుత్వ తీరు ఇందుకు ప్రధాన కారణాలుగా ఉన్నాయి. గుజరాత్, రాజస్థాన్‌లో ప్రకృతి సిద్ధంగా జీవిస్తూ, అంతరించిపోతున్న వాటిలో తీవ్రత అధికంగా ఉన్న బట్టమేక పక్షి (గ్రేట్ ఇండియన్ బస్టర్డ్ జిఎస్‌టి), లెస్సర్ ఫ్లోరికాన్ జాతుల ఆవాసాల్లో విమాన మార్గాలు, విద్యుత్ పంపిణీ లైన్లు ఏర్పాటు చేయడంపై దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టు స్పందించింది.

వాతావరణ మార్పులు, కాలుష్యం తదితర కారణాలతోపాటు అవి ఎగిరే మార్గాల్లో ఉన్న అధిక ఓల్టేజితో కూడిన ఓవర్‌హెడ్ ట్రాన్స్‌మిషన్ లైన్లు వాటి క్షీణతకు ప్రధాన కారణం. సమానత్వ హక్కును కల్పించే రాజ్యాంగంలోని 14వ అధికరణ, జీవించే హక్కును కల్పించే 21వ అధికరణ ఎంతో ప్రాధాన్యత కలిగినవి. స్వచ్ఛమైన పర్యావరణం లేకపోతే ఈ రెండు హక్కులకు తీవ్ర విఘాతం కలుగుతుంది. వాతావరణ మార్పులు, పర్యావరణ క్షీణత వల్ల ఆహార కొరత, తాగునీటి వనరులకు ప్రమాదం ఏర్పడితే తొలి ముప్పును ఎదుర్కొనేది నిరుపేదలే. ఈ విధంగా వాతావరణ మార్పులకు, మానవ హక్కులకు మధ్య ఎంతో సంబంధం ఉంది. పర్యావరణం, ఆరోగ్యానికి సంబంధించిన హక్కులు హరించుకుపోతే జీవన హక్కు, వ్యక్తిగత సమగ్రత, ఆరోగ్యం, నీరు, గృహ నిర్మాణం, సమాచార హక్కు, భావ వ్యక్తీకరణ హక్కు, ప్రాతినిధ్య హక్కు%ొా% ఇలా ఎన్నో హక్కులకు చెల్లుచీటీనే. వాతావరణ మార్పులు మనదేశంసహా ప్రపంచవ్యాప్తంగా తీవ్ర పరిణామాలకు కారణమవుతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో అసాధారణ రీతిలో ఉష్ణోగ్రతలు పెరుగుతుండగా, మరికొన్ని ప్రాంతాల్లో తుపానులు, వరదలు వంటి విపత్తుల్లో చిక్కుకుంటున్నాయి. భూతాపాన్ని నియంత్రించడం ద్వారానే ఈ తరహా ప్రమాదాలను రూపుమాపగలమని నిపుణులు చెబుతున్నారు. కార్పొరేట్ల అత్యాస, లాభాల కోసం పోటీ దీనికి ప్రధాన అడ్డంకిగా మారుతోంది. ఒక అధ్యయనం ప్రకారం గత ఏడాది వాతావరణ విపత్తుల కారణంగా ప్రపంచవ్యాప్తంగా 12 వేల మంది మరణించారు. అమెరికాకు చెందిన జార్జిటౌన్ విశ్వవిద్యాలయం విడుదల చేసిన నివేదిక ప్రకారం గత 20 ఏళ్లలో వాతావరణ మార్పుల కారణంగా ప్రపంచవ్యాప్తంగా 40 లక్షల మంది ప్రాణాలు కోల్పోయారు. పారిశ్రామిక విప్లవపు పూర్వ సగటు కంటే భూమి దాదాపు 1.2 డిగ్రీల సెల్సియస్ వేడెక్కింది. భూ ఉష్ణోగ్రతలో చోటుచేసుకునే స్వల్ప మార్పు కూడా గణనీయమైన ప్రభావాన్ని చూపుతుంది. ధనిక దేశాలు, ఆ దేశాల్లోని కార్పొరేట్లు వీటిని ఏ మాత్రం ఖాతరు చేయకుండా వాతావరణ విధ్వంసాన్ని కొనసాగిస్తున్నారు. పారిస్ వాతావరణ సదస్సు నిర్దేశించిన రెండు డిగ్రీల సెల్సియస్‌కు భూతాపాన్ని పరిమితం చేయాలన్న లక్ష్యాన్ని అందుకోవడం ప్రశ్నార్థకంగా మారింది. అమెరికా లాంటి ధనిక దేశాలే అందుకు మోకాలడ్డుతున్నాయి. 1.2 డిగ్రీల సెల్సియస్‌కే ప్రకృతి ఆగ్రహం కారణంగా చోటుచేసుకున్న పరిణామాలను చూస్తున్నాం. ఇది మరింత పెరిగితే జరిగే విపరిణామాలను తట్టుకోవడం అసాధ్యం. అటువంటి దుస్థితి రాకుండా ఉండాలంటే లాభార్జనకన్నా, విశ్వ మానవ శ్రేయస్సుకు ప్రాధాన్యతనిచ్చే ప్రత్యామ్నాయ విధానాలను అనుసరించడమే మార్గం. సుప్రీం నిర్దేశించినట్లు వాతావరణ మార్పుల ప్రతికూల ప్రభావాలపై పోరాటం ప్రతి ఒక్కరి ప్రాథమిక హక్కు, మానవ హక్కు. వాటిని కాపాడుకునే ఉద్యమంలో అందరూ భాగస్వాములవ్వాలి.

## పెంపుడు జంతువులకు వైద్య బీమా : హెచ్‌డిఎఫ్‌సి ఎర్గో వెల్లడి

ముబయి :

పెంపుడు జంతువులకు వైద్య బీమాను అందిస్తున్నట్లు హెచ్‌డిఎఫ్‌సి ఎర్గో తెలిపింది. వాటి సంరక్షణకు వైద్య పరీక్షల నుంచి శస్త్రచికిత్సలు, ఔషధాలను అందించే సమగ్ర బీమా పథకం 'పాస్ ఎన్ క్లాస్'ను ప్రారంభించినట్లు పేర్కొంది. ఏప్రిల్ 11న జాతీయ పెంపుడు జంతువుల దినోత్సవానికి ముందస్తుగానే ఈ పత్యేకమైన ప్లాన్‌ను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు పేర్కొంది. దేశంలో పెంపుడు జంతువుల సంరక్షణ మార్కెట్ ఏటా 13 శాతం పైగా పెరుగుతోందని అంచనా వేసింది.

## వాట్సాప్‌లో టాటా ఎఐఎ చెల్లింపు పరిష్కారాలు

ముంబయి :

జీవిత బీమా రంగంలో తొలి సారి తాము వాట్సాప్ ప్లాట్‌ఫారమ్‌లో ప్రీమియం చెల్లింపు సేవలను అందుబాటులోకి తెచ్చామని టాటా ఎఐఎ లైఫ్ ఇన్సూరెన్స్ (టాటా ఎఐఎ) తెలిపింది. గతంలో యుపిఐ ఆధారిత లావాదేవీలకు మాత్రమే పరిమితం చేయబడిన టాటా ఎఐఎ వినియోగదారులు ఇప్పుడు వాట్సాప్‌లో అనేక రకాల చెల్లింపు పద్ధతులను ఉపయోగించ వచ్చని పేర్కొంది. వాట్సాప్ ఉపయోగించి పాలసీదారులు ఇప్పుడు క్రెడిట్ కార్డ్, డెబిట్ కార్డ్, నెట్ బ్యాంకింగ్ ద్వారా సులభంగా పునరుద్ధరణ చెల్లింపులను చేయవచ్చని వెల్లడించింది. వాట్సాప్‌లో 27 సేవలను అందిస్తోన్నట్లు పేర్కొంది.

TATA AIA LIFE INSURANCE

# కుటుంబాలపై అప్పుల భారం

## తగ్గిన పొదుపు సామర్థ్యం 47 ఏళ్ల కనిష్ట స్థాయికి చేరిక మోతిలాల్ ఓస్వాల్ రిపోర్ట్

న్యూఢిల్లీ :

భారత ఆర్థిక వ్యవస్థలో ప్రమాద ఘంటికలు మోగుతున్నాయి. ప్రజల పొదుపు సామర్థ్యం పడిపోవడం.. అప్పుల భారం పెరగడంతో దేశంలో ఆర్థిక సంక్షోభ చాయలు నెలకొన్నాయి. బిజెపి ప్రభుత్వ విధానాలతో ప్రజల పొదుపు సామర్థ్యం దాదాపు ఐదు దశాబ్దాల



కనిష్టానికి పడిపోయింది. ఆదాయాలు, పొదుపు తగ్గడం రుణాల భారం పెరగడంతో భారత కుటుంబాలపై ఆర్థిక ఒత్తిడి తీవ్రంగా పెరిగిపోయిందని ఓ కీలక సంస్థ రిపోర్ట్‌లో తేలింది. 2023 డిసెంబర్ ముగింపు నాటికి స్థూల దేశీయోత్పత్తి (జిడిపి)లో కుటుంబాల అప్పు స్థాయి 40 శాతానికి చేరిందని ప్రముఖ ఆర్థిక సేవల సంస్థ మోతిలాల్ ఓస్వాల్ ఓ రిపోర్ట్‌లో వెల్లడించింది. మరోవైపు పొదుపు సామర్థ్యం జిడిపిలో 5 శాతానికి దిగజారి.. అతి కనిష్ట స్థాయి వద్ద నమోదయ్యింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) సెప్టెంబర్ 2023లోని అంచనా ప్రకారం.. 2022-23లో కుటుంబాల నికర విత్త పొదుపు స్థాయి జిడిపిలో 5.1 శాతానికి పడిపోయింది. ఇది 47 ఏళ్ల కనిష్ట స్థాయి కావడం గమనార్హం. దీన్ని ఆర్థిక మంత్రిత్వ శాఖ ఖండించడం మరింత విమర్శలకు దారి తీసింది. నివాసాలు, వాహనాలు వంటి ఆస్తులను కొనుగోలు చేయడానికి రుణాలు తీసుకోవడం వల్ల కుటుంబాలు గతంలో కంటే తక్కువ ఆర్థిక ఆస్తులను కలిగి ఉన్నాయని ఆర్థిక శాఖ పేర్కొంది. ఈ ఏడాది ఫిబ్రవరిలోనూ ప్రకటించిన 2022-23 జాతీయాదాయం సవరించిన అంచనాల్లో.. కుటుంబాల పొదుపు స్థాయి జిడిపిలో 5.3 శాతానికి తగ్గి.. 47 ఏళ్లలోనే కనిష్ట స్థాయికి దిగజారింది. మరోవైపు కుటుంబాల అప్పుల స్థాయి జిడిపిలో 38 శాతానికి ఎగిశాయి. 2020-21లో ఇది రికార్డ్ స్థాయిలో 39.1 శాతంగా ఉంది. ఇది దేశ ఆర్థిక వ్యవస్థలో ప్రమాద ఘంటికలకు సంకేతం.

### గుదిబండగా వ్యక్తిగత రుణాలు..

అవసరాల కోసం తీసుకుంటున్న వ్యక్తిగత రుణాలు కుటుంబాలకు గుదిబండగా మారుతున్నాయి. "డిసెంబర్ 2023 నాటికి కుటుంబాల అప్పులు జిడిపిలో 40 శాతానికి పెరిగి కొత్త గరిష్ట స్థాయికి చేరుకునే సూచనలు కనిపిస్తున్నాయి. బ్యాంకుల డేటా ఆధారంగా అన్‌సెక్యూర్డ్ వ్యక్తిగత రుణాలు వేగంగా పెరిగి కుటుంబాల అప్పులను మరింత పెంచనున్నాయి. ఆ తర్వాత సురక్షిత రుణాలు, వ్యవసాయ రుణాలు, వ్యాపార రుణాలు వేగంగా పెరుగుతాయి." అని మోతీలాల్ ఓస్వాల్ రీసెర్చ్ అనలిస్టులు నిఖిల్ గుప్తా, తనీషా లధా విశ్లేషించారు.మోతిలాల్ ఓస్వాల్ రిపోర్ట్ ప్రకారం.. 2022-23లో ప్రధానంగా ఆదాయాల వృద్ధిలో బలహీనతలు కుటుంబాల పొదుపు శక్తిని దెబ్బతీశాయి. అదే విధంగా వినియోగ వ్యయాలు, భౌతిక పొదుపు పెరుగుదల సేవింగ్స్‌పై ప్రతికూల ప్రభావం చూపాయి. 2023-24లోనూ ప్రయివేటు వినిమయం, కుటుంబాల పెట్టుబడుల్లో వృద్ధి బలహీనంగా కనబడింది. కుటుంబాల వార్షిక అప్పులు 5.8 శాతానికి ఎగిసే అవకాశం ఉందని మోతిలాల్ ఓస్వాల్ పరిశోధకులు అంచనా వేశారు. ఇది స్వాతంత్ర్య వచ్చిన తర్వాత అత్యధికంగా నమోదు కానుందన్నారు. కేంద్రంలో మోడీ సర్కార్ రెండో సారి అధికారంలోకి వచ్చిన తర్వాత దేశ అప్పులూ అమాంతం పెరిగిన విషయం తెలిసిందే. వాటి చెల్లింపులకు ప్రజలపై అనేక భారాలు మోపడం, ధరలు పెంచడం, హెచ్చు నిరుద్యోగం, ప్రజల ఆదాయాలు పడిపోవడం తదితర అంశాలు కుటుంబాలను అప్పుల పాలు చేస్తున్నాయనే విమర్శలు అనేకం ఉన్నాయి.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

బిజినెస్..

## సామ్‌సంగ్ నుంచి గెలాక్సీ ఎం55 5జి





న్యూఢిల్లీ :

సామ్‌సంగ్ కొత్తగా గెలాక్సీ 55, గెలాక్సీ ఎం 15 స్మార్ట్‌ఫోన్లను విడుదల చేసింది. ఈ 5జి ఫోన్లకు నాలుగు సార్లు ఒఎస్ అప్‌గ్రేడ్‌తో సహా ఐదేళ్లు సెక్యూరిటీ అప్‌డేట్‌తో అందిస్తున్నట్లు పేర్కొంది. ఎం55 5జిని 6.7 అంగుళాల హెచ్‌ఎఫ్‌డి సహా సూపర్ అమోలెడ్ ప్లస్ డిస్‌ప్లేతో అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపింది. 50ఎంపి మెయిన్ కెమెరాతో పాటు సెల్ఫీ కోసం కూడా 50 ఎంపి కెమెరాను కలిగి ఉంది. దీని ప్రారంభ ధరను రూ.26,999గా ప్రకటించింది. గెలాక్సీ ఎం15 5జి ప్రారంభ ధరను రూ.14,499గా పేర్కొంది.

## విదేశాల్లో వ్యాపారాలకు ఓలా గుడ్‌బై..

బెంగళూరు :

ప్రముఖ క్యాబ్ సేవల సంస్థ ఓలా క్యాబ్స్ ఇతర దేశాల్లోని తన కార్యకలాపాల నుంచి వైదొలగుతున్నట్లు ప్రకటించింది. ప్రస్తుత ఏప్రిల్ ముగింపునకల్లా బ్రిటన్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌లోని తన వ్యాపారాన్ని మూసివేయనుంది. దీనిపై అక్కడి వినియోగదారులకు సమాచారం అందిస్తోంది. పూర్తిగా భారత్ మార్కెట్‌పై దృష్టి సారించనున్నట్లు సమాచారం. ఆయా దేశాల్లో ఎదురవుతున్న పోటీ నేపథ్యంలో వెనక్కి తగ్గినట్లు తెలుస్తోంది.



# 36,596 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు..కలెక్టర్ హరి చందన








**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

యాసంగి ధాన్యం కొనుగోలు లో భాగంగా నల్గొండ జిల్లాలో ఇప్పటివరకు 36,596 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడమే కాకుండా ,రైతుల ఖాతాలలో 12 కోట్ల 66 లక్షల రూపాయల జమ చేయడం జరిగిందని ,జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి వివరించారు. నల్గొండ జిల్లాలో ధాన్యం కొనుగోలుకు సంబంధించి 370 కొనుగోలు కేంద్రాలను తెలిపారు .యాసంగి ధాన్యం కొనుగోలులో ఎలాంటి ఇబ్బందులు లేవని అని కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతులు కల్పించామని చెప్పారు.ధాన్యం సేకరణ, తాగునీటి సరఫరా పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన,, వడదెబ్బ అంశాలపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ. శాంతి కుమారి హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు జిల్లా అధికారులతో వారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ధాన్యం కొనుగోలు సమీక్ష సందర్భంగా జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన మాట్లాడుతూ ఎప్పటికప్పుడు రైతుల నుండి యసంగి ధాన్యం కొనుగోలు చేస్తూ రైతుల ఖాతాలోకి డబ్బులు సైతం జమ చేస్తున్నామని, వానాకాలం సీఎంఆర్ డెలివరీ ని సైతం పూర్తి చేస్తామని తెలిపారు. అంతకుముందు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ. శాంతి కుమారి ధాన్యం కొనుగోలు ,తాగునీటి ఎద్దడి నివారణ, వడదెబ్బలపై పలు సూచనలను చేశారు. పాఠశాలల ప్రారంభం నాటికి అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా చేపట్టిన పనులన్నిటిని పూర్తిచేయాలని చెప్పారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్దేశించిన లక్ష్యం ప్రకారం ధాన్యం కొనుగోలును పూర్తి చేయాలన్నారు. వడదెబ్బ కారణంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని, ప్రజలు వడదెబ్బకు గురికాకుండా వడదెబ్బపై ప్రజల్లో పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని ఆమె సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి. పూర్ణచంద్రరావు,వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భువనగిరి ఎంపీ నియోజకవర్గ ముఖ్య నాయకులతో భేటీ....

**జనగామ ,అక్షిత ప్రతినిధి:**

బుధవారం రోజు ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో జరిగిన ముఖ్య నేతల సమావేశానికి హాజరైన కొమ్మూరి ప్రతాప్ రెడ్డి.... ఈ రోజు మునుగోడు ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి గారి నివాసంలో భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ పార్టీ ముఖ్యనేతల సమావేశానికి హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి , జనగామ నియోజకవర్గ ఇన్చార్జి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి లతో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని, పార్టీ ఇచ్చిన మేనిఫెస్టోలను ప్రజల ముందుకు తీసుకెళ్లి భువనగిరి పార్లమెంటు అభ్యర్థినీ భారీ మెజార్టీతో గెలిపించుకొని రాహుల్ గాంధీకి కానుకగా ఇవ్వాలన్నారు....



# వడదెబ్బపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలి...

## వచ్చే విద్యా సంవత్సరం లోపు అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా పాఠశాలల్లో మౌలిక వసతుల పనులను పూర్తిచేయాలి....

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్....





**జనగామ ,అక్షిత ప్రతినిధి:**

బుధవారం నాడు, హైదరాబాద్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత అధికారులతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, తాగునీటి సరఫరా, అమ్మ ఆదర్శ పాఠశాలల మరమ్మతులు, సమ్మర్ యాక్షన్ ప్లాన్, ధాన్యం కొనుగోళ్లు, సీఎంఆర్, తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పింకేశ్ కుమార్, (రెవెన్యూ) రోహిత్ సింగ్, సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పాల్గొన్నారు.అనంతరం సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సమీక్ష సమావేశం నిర్వహించి మాట్లాడారు. జిల్లాలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో తాగునీరు అందించే వనరులను గుర్తించి ఏమైనా మరమ్మతులు ఉంటే వెంటనే పూర్తిచేయాలన్నారు. సమ్మర్ యాక్షన్ ప్లాన్ ప్రకారం ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిరంతరం తాగునీటి సరఫరా చేయాలన్నారు. సిఎంఆర్ రోజూవారీ లక్ష్యాలను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇప్పటికే ప్రారంభించిన కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా గుర్తించిన మౌలిక వసతుల పనులు వచ్చే విద్యా సంవత్సరం లోపు పూర్తవ్వాలని, జిల్లాలోని (273) పాఠశాలలకు సంబంధించి గుర్తించిన పనుల మోడల్ స్కూల్ ప్లాన్ లను, బడ్జెట్ అంచనా వ్యయానికి సంబంధించిన వివరాలను మూడు రోజుల్లోగా అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వేసవి కాలం దృష్ట్యా తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని పీహెచ్సీ కేంద్రాలు, సబ్ సెంటర్ లలో ఔషధ నిల్వలు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు సరిపడా అందుబాటులో ఉండాలని అధికారులకు సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జెడ్పీ సీఈఓ, ఇంఛార్జి డిపిఓ అనిల్ కుమార్, డిసిఎస్ఓ రోజా రాణి, డిఎఓ వినోద్ కుమార్, డీఆర్డీఏ మొగులప్ప, డిఎం సివిల్ సప్లై ప్రసాద్, డిఎంహెచ్ఓ హరీష్ రాజ్, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, వివిధ శాఖల సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పేకాట స్థావరంపై టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి



**చేర్యాల,ఏప్రిల్ 10 అక్షిత ప్రతినిధి:**

చేర్యాల పట్టణంలో శ్రీ మల్లికార్జున క్లినిక్ లో కొంతమంది వ్యక్తులు కలసి పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారం మేరకు బుధవారం సిద్దిపేట జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీస్ అధికారులు మరియు చేర్యాల పోలీసులు వెళ్లి రైడ్ చేసి ఐదుగురిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 34,890/- రూపాయలు,5 మొబైల్ ఫోన్లు, మరియు పేక ముక్కలను స్వాధీనం చేసుకొని చేర్యాల పోలీసులు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు.ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ అధికారులు, మాట్లాడుతూ ఎవరైనా బహిరంగ ప్రదేశంలో కానీ ఇళ్లల్లో గానీ పేకాట ఆడితే సమాచారం అందించాలని కోరుతూ, జూదం పేకాట ఆడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పేకాట ఆడిన వారిలో చేర్యాల పట్టణవాసులేనని వారిలో చిలుకూరి రమేష్, ఏను శెట్టి అమర్నాథ్, బొడిగె శ్రీధర్, మోటు గౌరీనాథ్, ఉప్పులూరి శ్రీధర్ లు ఉన్నారు. అదేవిధంగా ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక, పిడిఎస్ రైస్, అక్రమ రవాణా చేసిన మరియు పేకాట, జూదం, గంజాయి వంటి ఇతర మత్తు పదార్థాలు చట్టానికి వ్యతిరేకంగా విక్రయించినట్లయితే సమాచారం వెంటనే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారుల నంబర్లకు 871266445,8712667446, సమాచారం అందించాలని కోరారు.

# జనగామ జిల్లా ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు...

## జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరు ప్రతాపరెడ్డి...

**జనగామ, అక్షిత ప్రతినిధి:**



జనగామ జిల్లా ప్రజలకు రంజాన్ పండగ శుభాకాంక్షలు... తెలుపుతున్న జనగామ డిసిసి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి, నెలవంక రాకతో ప్రారంభమైన రంజాన్ మాసం మళ్లీ నెలవంక దర్శనంతో ముగుస్తుందని అన్నారు. నెల రోజులు పాటు ముస్లింలు రోజా పాటిస్తారని, దాతృత్వం, ధార్మిక చింతనే పవిత్ర రంజాన్ మాసమని ఆయన తెలిపారు. ముస్లింల పవిత్ర గ్రంథం ఖురాన్ అవతరించిన రంజాన్ మాసమును ముస్లింలు ఎంతో పవిత్రంగా భావిస్తారని ఈ పవిత్ర మాసంలో ఉపవాస దీక్షలు, ఆధ్యాత్మిక చింతన, దాన ధర్మాలు చేస్తారన్నారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు. భక్తి శ్రద్ధలతో ముస్లిం ప్రజలు పండుగను ఘనంగా జరుపుకోవాలని ఆయన తెలిపారు.

# లాస్య నందిత సోదరికే కంటోన్మెంట్ టిక్కెట్

## నివేదిత పేరును ఖరారు చేసిన కెసిఆర్



**హైదరాబాద్,అక్షిత ప్రతినిధి:**

కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా సాయన్న మరో తనయ నివేదిత పేరును పార్టీ అధినేత కేసీఆర్ ఖరారు చేశారు. పార్టీ ముఖ్యులు, స్థానిక నేతలతో చర్చించిన అనంతరం దివంగత ఎమ్మెల్యే సాయన్న కూతురు నివేదితను అభ్యర్థిగా ప్రకటించినట్లుగా బీఆర్ఎస్ పార్టీ అధికారిక ప్రకటన చేసింది.ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన కంటోన్మెంట్ నియోజకవర్గ ఎమ్మెల్యే లాస్య నందిత మరణంతో ఆ స్థానంలో ఉప ఎన్నిక వచ్చిన సంగతి తెలిసిందే. కంటోన్మెంట్ దివంగత ఎమ్మెల్యే జి.సాయన్న కుమార్తె నివేదిత. 2023 ఫిబ్రవరిలో సాయన్న కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ సికింద్రాబాద్‌లోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. 2023 నవంబరులో జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో సాయన్న కుమార్తె లాస్య నందితకు కేసీఆర్ టికెట్ ఇచ్చారు. ఆ ఎన్నికల్లో లాస్య నందిత విజయం సాధించారు. కానీ, ఎన్నికల ఫలితాలు విడుదలైన మూడు నెలల వ్యవధిలోనే లాస్య నందిత ఓఆర్ఆర్ పై జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు.

# కాంగ్రెస్‌ను పడగొట్టే ఖర్మ మాకు లేదు

## రాముడికి మొక్కుదాం..బీజేపిని తొక్కుదాం

## ఫోన్ ట్యాపింగ్ కాదు..మంచినీళ్లపై దృష్టి పెట్టండి

## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్




**హైదరాబాద్,అక్షిత ప్రతినిధి:**

రాముడు మాకు కూడా దేవుడే. రాముడికి మొక్కుదాం.. ఓటుతో ఎన్నికల్లో బీజేపీనీ తొక్కుదాం అంటూ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఘట్‌కేసర్ బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు. రేవంత్ రెడ్డి ఐదేళ్లు ముఖ్యమంత్రిగా ఉండాలని కోరుకుంటున్నానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టాల్సిన ఖర్మ మాకు లేదు అన్నారు కేటీఆర్. ఫోన్ ట్యాపింగ్ మీద పెట్టిన శ్రద్ధ.. మంచినీళ్ల మీద పెట్టమని హితవు పలికారు. రైతు బంధు, దళిత బంధు, రంజాన్ తోఫా, క్రిస్మస్ గిఫ్ట్, బతుకమ్మ చీరలు సహా అన్ని రద్దు చేశారని విమర్శించారు. రాహుల్ భారత్ జోడో యాత్ర అని దేశమంతా తిరుగుతుంటే రేవంత్ రెడ్డి ప్రధాని మోదీ నా పెద్దన్న అంటారని ఎద్దేవా చేశారు. లిక్కర్ స్కామ్ జరగలేదని రాహుల్ అంటే లేదు లిక్కర్ స్కామ్ జరిగిందని రేవంత్ అంటున్నారని చెప్పారు. కాంగ్రెస్?లో రాహుల్, రేవంత్ రెండు నాలుకలు అని విమర్శించారు.ఖచ్చితంగా రేవంత్ రెడ్డి కేసులు తప్పించుకోవడం కోసం బీజేపీలో చేరుతారని కీలక వ్యాఖ్యలు చేశారు. ఒక్క సీటు కూడా రాదన్న రేవంత్ రెడ్డి తాను విసిరిన ఛాలెంజ్ పట్ల సప్పుడు చేయలేదన్నారు. ఈటలకు ఓటు వేసినా ఇక్కడ ఉండరు.. హుజురాబాద్ వెళ్ళిపోతారని విమర్శనాస్త్రాలు సంధించారు. బీఆర్ఎస్ తరపున బరిలో నిలిచిన లోకల్ అభ్యర్థి రాగిడిని గెలిపించాలని కోరారు. రాముడిని మొక్కుదాం.. బీజేపీని తొక్కుదాం.. అంటూ నినాదాలు చేశారు. రాముడి పేరు చెప్పుకుని రాజకీయం చేసే బీజేపీని ఓడించాలని పిలుపునిచ్చారు. సీఎం రేవంత్, ప్రధాని మోదీ ఇద్దరూ కలిసి తెలంగాణను ఆగం చేయాలని చూస్తున్నారని ఆరోపించారు.

# రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చిన కెసిఆర్

## మోడీ దెబ్బకు కేరళ పారిపోయిన రాహుల్

## చేవెళ్ల ప్రచారంలో కొండా విశ్వేశ్వర్ రెడ్డి విమర్శలు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి:**

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీపై బీజేపీ నేత కొండా విశ్వేశ్వర్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ధనిక రాష్ట్రాన్ని కేసీఆర్ దివాలా రాష్ట్రంగా మార్చారని ధ్వజమెత్తారు. తెలంగాణను అప్పుల ఊబిలోకి నెట్టారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ పని అయిపోయిందని విశ్వేశ్వర్ రెడ్డి విమర్శించారు. ప్రధాని మోదీ ప్రభంజనాన్ని తట్టుకోలేక రాహుల్ గాంధీ కేరళ పారిపోయారని ధ్వజమెత్తారు. ప్రజా ఆశీర్వాద యాత్రలో భాగంగా చేవెళ్ల నియోజకవర్గంలో కొండా విశ్వేశ్వర రెడ్డి పర్యటించారు. శంకర్‌పల్లి మండలంలో గల లక్ష్మారెడ్డి గూడా, గాజుల గూడ, దోబి పెట్ అలంకాన్ గూడ, ఫతేపూర్, బుల్కాపూర్, మూకిళ్ల, ప్రొద్దుటూరు గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. దారి పొడవునా ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. యావత్ దేశం ప్రధాని మోదీ వెంట నడుస్తోందదని విశ్వేశ్వర్ రెడ్డి తెలిపారు. లోక్ సభ ఎన్నికల్లో ప్రధాని మోదీకి తిరుగులేదని స్పష్టం చేశారు. ప్రధాని మోదీ రైతులను ఆదుకునేందుకు సబ్సిడీ ఎరువులు అందిస్తున్నారని గుర్తుచేశారు. పంటకు మద్దతు ధర, కిసాన్ సన్మాన్ నిధి పథకం ద్వారా పెట్టుబడి సాయం అందిస్తున్నారని తెలిపారు. ప్రధాని మోదీ పాలనలో దేశ కీర్తి, ప్రతిష్టలు పెరిగాయని వివరించారు. కొండా విశ్వేశ్వర్ రెడ్డి ప్రజా ఆశీర్వాద యాత్రలో బీజేపీ చేవెళ్ల కన్వీనర్, చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కే ఎస్ రత్నం, రాజేంద్రనగర్ కంటెస్టెంట్ ఎమ్మెల్యే, మైలార్ దేవులపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి, బీజేపీ శంకర్ పల్లి మండల అధ్యక్షుడు రాములు గౌడ్, కన్వీనర్ ప్రతాపరెడ్డి, పార్టీ నాయకులు నరసింహులు, సురేష్ యాదవ్, పరమేశ్వర్ రెడ్డి, కన్నా వాసుదేవ్, కోమటి రెడ్డి దినేష్ రెడ్డి, కృష్ణారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, రవి, జంగారెడ్డి, పాల్గొన్నారు.

# ఎంపీపీ కి ఘన సత్కారం



**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

రామన్నపేట ఎంపీపీగా పూస బాలమణి బాల నర్సయ్య ఎన్నిక కావడం పట్ల తెలంగాణ మాదిగ దండోరా రాష్ట్ర గౌరవ అధ్యక్షులు రుద్రాల స్వామి మాదిగ ఆధ్వర్యంలో నాయకులు బుధవారం ఎంపీపీని శాలువాతో సత్కరించి బొకే అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పూస బాలకిషన్, గోదాసు శ్రీమన్నారాయణ, కేశవ దాసు వెంకటేశం పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో అధికారుల తనిఖీలు...



**జనగామ ,అక్షిత ప్రతినిధి:**

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో అధికారులు ముమ్మర తనిఖీలు చేపట్టారు. మండలంలోని వి ఎస్ ఆర్ నగర్ గ్రామంలో ఫ్లయింగ్ స్క్వాడ్ టీం లీడర్ శ్రీనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో వాహనాలను తనిఖీ చేశారు అనంతరం వారు మాట్లాడుతూ 50 వేల రూపాయల కంటే ఎక్కువ తీసుకెళ్లడానికి వీలులేదని మద్యం రవాణా మరియు అమ్మకాలు జరిపిన యెడల చర్యలు ఉంటాయన్నారు ఎన్నికల నియమావళి పాటించని యెడల చర్యలు తప్పమన్నారు.

# ఘనంగా హనుమాన్ నగర్ అధ్యక్షుడు ఎం.విఠల్ జన్మదిన వేడుకలు



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి:**

కూకట్ పల్లి డివిజన్ హనుమాన్ లో హనుమాన్ నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎం.విఠల్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. బుధవారం హనుమాన్ నగర్ లోని వారి కార్యాలయంలో కాలనీవాసులు, సంక్షేమ సంఘం సభ్యులు, శాలువాతో సన్మానించి తలపాగా పెట్టి పూలదండ వేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ బిఆర్ఎస్ నాయకులు టీ.నర్సింలు,ఎక్ నాథ్ దున్గే,బాలు యాదవ్,శ్రీకాంత్ యాదవ్,ఎర్రన్న,విఠల్,రామ్ రెడ్డి నరసింహ చారి,రాములు, మల్లికార్జున్,వెంకట్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# నగల దుకాణంలో చోరీ

**గరిడేపల్లి అక్షిత న్యూస్**



కీతవారిగూడెం గ్రామ సెంటర్ లో గల లక్ష్మి శ్రీనివాస జ్యుయలరీ నందు మంగళవారం అర్ధరాత్రి సమయంలో నగదు, నగలు చోరీ చేయడం జరిగింది. గరిడేపల్లి ఎస్ ఐ అందించిన వివరాల ప్రకారం ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు బంగారు షాప్ యొక్క షట్టర్ ను మరియు తాళం ను పగులగొట్టి చిన్న షట్టర్ ను లేపి షో కేస్ ట్రై లో ఉన్న నాలుగు జతల బంగారం మాటిలు, ఉంగరాలు, కొంత వెండి, కౌంటర్ లో ఉన్న నగదు 40,000/- వీటి మొత్తం విలువ 2,60,000/- ఉండవచ్చు అని దుకాణం యజమాని బంగారు రాజేష్ ఫిర్యాదు మేరకు కేస్ నమోదు చేసి ధర్యాప్ట్ చేయడం జరుగుతుంది అని యస్ ఐ ఈట సైదులు తెలిపినారు. ఇట్టి సంఘటన స్థలం ను హుజూర్ నగర్ సి ఐ మరియు క్లూస్ టీమ్ సందర్శించి వివరాలు సేకరించారు.



# తాళాలు పగలగొట్టి చోరీ

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో బుధవారం తెల్లవారుజామున దొంగలు రెచ్చిపోయారు...వరుసగా ఐదిళ్లలో దొంగతనానికి పాల్పడ్డారు. హౌసింగ్ బోర్డ్ కాలనీలో నివాసం ఉంటున్న మోర చంద్రశేఖర్ తో పాటు, మరో 4 ఇళ్ళవారు వివిధశుభకార్యాలు, పనులపై ఇంటికి తాళం వేసి వెళ్లారు. ఇదే అదునుగా భావించిన గుర్తుతెలియని దుండగులు బుధవారం తెల్లవారుజామున తాళాలు పగలగొట్టి చోరీకి పాల్పడినట్లు స్థానికులు తెలిపారు. ఈ ఘటనపై ఒన్ టౌన్ పోలీసులకు సమాచారం అందించగా క్లూస్ టీం సాయంతో దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు. సుమారు 60 వేల నగదుతో పాటు,బంగారు ఆభరణాలు ఎత్తుకెళ్లినట్లు పోలీసులు గుర్తించారు. బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

# వర్షాకాలం ముగిసే వరకు నీటి ఎద్దడి రాకుండా చూడాలి

## నిరంతరాయంగా ఇదే పద్ధతిని కొనసాగించాలి

## కలెక్టర్లతో వేసివి నీటి ఎద్దడిపై సిఎస్ సమీక్ష



**హైదరాబాద్,అక్షిత ప్రతినిధి:**

రాష్ట్రంలో తాగునీటి పరిస్థితి, వరిధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, పాఠశాలల్లో అత్యవసర నిర్వహణ పనులు, వడదెబ్బ నివారణ చర్యల పై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఈరోజు జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్రంలో తాగునీటి పరిస్థితిని నిశితంగా పరిశీలించి, నిరంతరాయంగా నీటి సరఫరా జరిగేలా అద్భుతమైన టీమ్ వర్క్ చేసినందుకు జిల్లా కలెక్టర్లను ఆమె అభినందించారు. వేసవిలో నీటి ఎద్దడి నివారణకు కలెక్టర్ల వద్ద తగినన్ని నిధులు అందుబాటులో ఉంచామని ఆమె అన్నారు. వర్షాకాలం ప్రారంభమయ్యే వరకు ఇదే విధమైన నిఘా కొనసాగించాలని, ప్రతిరోజూ పరిస్థితిని పర్యవేక్షించాలని ఆమె కలెక్టర్లను కోరారు. ప్రతి ఇంటికి సరిపడా నీటి సరఫరా ఉండేలా మొదటి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. తాగునీటి పరిస్థితిని పర్యవేక్షించేందుకు నియమించిన ప్రత్యేక అధికారులు గ్రామాలను సందర్శించి నీటి సరఫరాలో జరుగుతున్న అంతరాయాల వివరాలను నేరుగా ప్రజల నుండి అడిగి తెలుసుకోవాలని ఆమె సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి తెలిపారు. ఈ కేంద్రాల్లో తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, దాన్యం శుభ్రపరిచే యంత్రాలు, టార్పాలిన్లు ఏర్పాటు చేశామన్నారు. పాఠశాలల్లో అత్యవసరంగా చేపట్టాల్సిన మరమ్మత్తు పనులపై ఆమె ప్రస్తావిస్తూ. నిధులు కూడా విడుదలయ్యాయని, పనులు ప్రారంభించేందుకు ఎన్నికల సంఘం నుంచి అవసరమైన అనుమతులు కూడా రావడంతో పనులు వేగవంతం చేయాలని కలెక్టర్లను ఆదేశించారు.

రాష్ట్రంలో నెలకొన్న వేడిగాలులపై జిల్లా టాస్కోఫర్స్ కమిటీలను ఏర్పాటు చేసి కమ్యూనిటీ హెల్త్ వర్కర్లు, మెడికల్ ఆఫీసర్లు, సూపర్వైజరీ సిబ్బందికి అవగాహన కల్పించామన్నారు. ఆరోగ్య సదుపాయాలను పెంచడంతోపాటు వేడిగాలుల ఎక్కువ గా ఉన్న సమయంలో చేయకూడని పనులు, తీసుకోవాల్సిన జాగ్రత్తల పై ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నామన్నారు. ÷ఖడియో కాన్ఫరెన్స్ లో ప్రిన్సిపల్ సెక్రటరీ పీఆర్ అండ్ ఆర్డీ సందీప్ కుమార్ సుల్తానియా, విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బీ వెంకటేశం, సీడీఎంఏ దివ్య, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్, సుదర్శన్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# నేడు ఈదుల్ ఫజతర్

## రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన సిఎం రేవంత్



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి:**

రంజాన్ సందర్భంగా రాష్ట్రంలోని ముస్లిం సోదరులందరికీ సీఎం రేవంత్ రెడ్డి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈద్ ఉల్ ఫితర్ వేడుకలను రాష్ట్రంలోని ముస్లింలందరూ ఆనందంగా జరుపుకొని అల్లా దీవెనలను అందుకోవాలని ఆకాంక్షించారు. నెల రోజుల కఠిన ఉపవాస దీక్షల అనంతరం జరుపుకునే రంజాన్ పండుగను ముస్లింలు తమ కుటుంబ సభ్యులు, బంధు మిత్రులందరితో ఇంటిల్లిపాది సంతోషంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. అన్ని సేవలకు మించి మానవ సేవ అత్యున్నతమైనదని చాటి చెప్పే రంజాన్ పండుగ లౌకిక వాదానికి, మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. ముస్లింల పవిత్ర గ్రంథం ఖురాన్ ఉద్భవించిన రంజాన్ మాసంలో ముస్లింలు అనుసరించే కఠోర ఉపవాస దీక్షలు, క్రమశిక్షణతో నిర్వహించే ప్రార్థనలు, జకాత్, ఫిత్రా పేరుతో పేదలకు చేసే దాన ధర్మాలు మానవాళికి ఆదర్శంగా నిలుస్తాయన్నారు.

# పవన్ కళ్యాణ్‌కు ఇసి నోటీసులు

**అమరావతి,అక్షిత ప్రతినిధి:**

జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్‌కు ఎన్నికల కమిషన్ బుధవారం నోటీసులు ఇచ్చింది. ఎలక్షన్ కోడ్ ఆఫ్ కండక్ట్‌కు విరుద్ధంగా పవన్ మాట్లాడారని ఈసికి ఏప్రిల్ 8న విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు ఫిర్యాదు చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఉద్దేశించి స్కాం స్టార్, లాండ్ గ్రాబర్, సాండ్ అండ్ లిక్కర్ ఎంపరర్ అంటూ వివాదాస్పద వ్యాఖ్యలు చేసినందుకు పవన్‌కల్యాణ్‌కు ఈసీ నోటీసులిచ్చింది. 48గంటల్లోగా వివరణ ఇవ్వాలని నోటీసుల్లో కోరింది.

# లాయర్లను కలిసేందుకు అదనపు సమయం

## కేజ్రీవాల్ అభ్యర్థనను తోసిపుచ్చిన కోర్టు

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి:**

మద్యం కుంభకోణానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో అరెస్ట్ అయిన ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు తాజాగా మరో ఎదురుదెబ్బ తగిలింది. జ్యుడీషియల్ కస్టడీలో ఉన్న సమయంలో తన లాయర్లను కలిసేందుకు అదనపు సమయం ఇవ్వాలని కోరుతూ ఢిల్లీ ముఖ్యమంత్రి చేసిన విజ్ఞప్తిని ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు బుధవారం కొట్టివేసింది. ప్రస్తుతం తీహార్ జైల్లో ఉన్న కేజ్రీవాల్‌కు వారానికి రెండుసార్లు మాత్రమే తన లాయర్లను కలవడానికి అనుమతి ఉంది. అయితే.. వారానికి ఐదుసార్లు కలిసేలా అనుమతి ఇవ్వాలని ఆయన కోర్టుని కోరారు. ఆ విజ్ఞప్తిని న్యాయస్థానం రిజెక్ట్ చేయడంతో.. ఇంతకుముందులా వారానికి రెండుసార్లు మాత్రమే లాయర్లను కలవడానికి వీలుంటుంది. మరోవైపు.. తన అరెస్ట్, రిమాండ్‌ని సవాల్ చేస్తూ ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన కేజ్రీవాల్‌కు నిరాశే ఎదురైంది. అరెస్టు, రిమాండ్ చట్టవిరుద్ధం కాదని.. మనీలాండరింగ్‌పై ఈడీ తగిన ఆధారాలు చూపించిందని.. గోవా ఎన్నికలకు డబ్బు ఇచ్చినట్లు అప్రూవర్ చెప్పారని హైకోర్టు స్పష్టం చేసింది. తమ ముందు ఉంచిన ఫైల్స్, మెటీరియల్‌ని బట్టి చూస్తే.. 'మాండేట్ ఆఫ్ లా'ను ఇఆ అనుసరించిందని స్పష్టమవుతుందని తెలిపింది. ముఖ్యమంత్రికి ఒక న్యాయం, సామాన్యులకు మరో న్యాయం ఉండదని జస్టిస్ స్వర్ణకాంత శర్మతో కూడిన ధర్మాసనం తేల్చి చెప్పింది. దీంతో.. కేజ్రీవాల్ సుప్రీంకోర్టుని ఆశ్రయించారు. ఈమేరకు.. సుప్రీంలో పిటిషన్ దాఖలు చేసినట్లు కేజ్రీవాల్ తరఫు న్యాయవాది వివేక్ జైన్ తెలిపారు. తన అరెస్ట్‌పై హైకోర్టు చేసిన వ్యాఖ్యలె కూడా ఆ పిటిషన్‌లో అభ్యంతరం వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఇదిలావుండగా.. కేజ్రీవాల్ అరెస్ట్‌పై ఆమ్ ఆద్మీ పార్టీ నేతలు తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు. తమ నేతని ఎదుర్కొనే ధైర్యం లేకే ఇలా అరెస్ట్ చేయించారంటూ ఆ పార్టీ నేతలు వ్యాఖ్యానించారు. తాజాగా ఆప్ ఎంపీ సంజయ్ సింగ్ మాట్లాడుతూ.. మోదీ ప్రభుత్వం ఢిల్లీ ముఖ్యమంత్రిని జైల్లో ఉంచాలని కోరుకుంటోంది. రెండు రోజుల క్రితం కేజ్రీవాల్ తన లాయర్‌ని కలిశారు. అప్పుడు ఆయన ఓ సందేశం ఇచ్చారు. ఎమ్మెల్యేలంతా తమ ప్రాంతాలకు వెళ్లి, ప్రజల సమస్యలను వినాలని ఆదేశించారు. దీని ఆధారంగా.. కేజ్రీవాల్‌కు వ్యతిరేకంగా విచారణ జరిపిస్తున్నారు. కుటుంబ సభ్యులు, న్యాయవాదుల్ని కలవకుండా అడ్డుకుంటామని బెదిరింపులకు పాల్పడుతున్నారని చెప్పుకొచ్చారు.

# హోర్డింగ్‌లకు సంబంధించిన లెక్కలు చెప్పాల్సిందే

## ప్రచురణకర్తల పేర్లను తెలపాల్సిందే

## రాజకీయ పార్టీలకు ఎన్నికల సంఘం షాక్

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి:**

రాజకీయ పార్టీలకు కేంద్ర ఎన్నికల సంఘం షాక్ ఇచ్చింది. హోర్డింగ్‌లకు సంబంధించిన లెక్కలను సైతం వెల్లడించాలని సూచించింది. దీనికి సంబంధించి ప్రచురణకర్తల పేర్లను ప్రకటించాలని ఆదేశించింది. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏర్పాటు చేసే హోర్డింగ్స్ విషయంలో తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని సూచించింది. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం జాయింట్ డైరెక్టర్ అనూజ్ చండక్ ఓ ప్రకటన విడుదల చేశారు. అభ్యర్థుల ప్రచార ఖర్చును అంచనా వేయడానికి హోర్డింగ్స్‌పై ప్రచురణ కర్తల పేర్లు తప్పనిసరిగా ముద్రించాలని ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. ఇటీవల కాలంలో ప్రచురణ కర్తల పేర్లు లేకుండా ఎన్నికల ప్రచారానికి సంబంధించిన బ్యానర్లు, హోర్డింగ్స్ ఎక్కువుగా ఏర్పాటు చేస్తున్నారు. దీంతో ఎన్నికల సంఘం రంగంలోకి దిగి స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఎన్నికలు జరిగే అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలి ప్రాంతాలకు ఈ నిబంధనలు వర్తిస్తాయని అధికారులు తెలిపారు. అలాగే ఎన్నికల సంబంధిత సామాగ్రి, హోర్డింగ్స్ విషయంలో కఠినంగా వ్యవహరించాలని అధికారులకు ఈసీ సూచించింది. ఛీఫ్ ఎలక్షన్ కమీషనర్ రాజీవ్ కుమార్, జ్ఞానేష్ కుమార్, సుఖ్‌బీర్ సింగ్ సంధు ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు అనూజ్ చండక్ తెలిపారు. ప్రజాప్రతినిధ్య చట్టం 1951 ప్రకారం ఎన్నికల ప్రచారంతో సంబంధం ఉన్న కరపత్రాలు, పోస్టర్లు, ప్లకార్డులు, బ్యానర్లపై ప్రచురుణ కర్త పేరు లేకుండా ముద్రించడానికి వీలులేదన్నారు. అధికారంలో ఉన్న రాజకీయ పార్టీలు ప్రభుత్వ ఖర్చుతో రాజకీయ ప్రకటనలు ఇవ్వరాదని తెలిపారు. ప్రతి రాజకీయ పార్టీ తమ ప్రకటనలను ముందుగానే సర్టిఫికిషేన్ చేయించుకోవాలని ఎన్నికల సంఘం అధికారులు సూచించారు.

# పతంజలి క్షమాపణలు తిరస్కారం

## చర్యలకు సిద్ధంగా ఉండండి

## ఘాటుగా హెచ్చరించిన సుప్రీం ధర్మాసనం

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి:**


తప్పుదోవ పట్టించే ప్రకటనల కేసులో పతంజలి రెండోసారి క్షమాపణలు చెప్పడాన్ని సుప్రీంకోర్టు తిరస్కరించింది, బాబా రామ్‌దేవ్, ఆచార్య బాలకృష్ణ దాఖలు చేసిన అఫిడవిట్ ను బుధవారం సుప్రీంకోర్టు కొట్టివేసింది. బాబా రామ్‌దేవ్ కోర్టు ధిక్కార చర్యలను తేలికగా తీసుకుంటు న్నారని సుప్రీంకోర్టు పేర్కొంది. తమ ఆదేశాలను పదేపదే ఉద్దేశపూర్వకంగా ఉల్లంఘించినందకు క్షమాపణ సరిపోదని.. కోర్టు ధిక్కరణ చర్యలకు సిద్ధంగా ఉండండని హిమా కోహ్లీ, అహ్సానుద్దీన్ అమానుల్లాలతో కూడిన ధర్మాసనం హెచ్చరించింది. వారి క్షమాపణలను అంగీకరించబోమని, చర్యలకు సిద్ధంగా ఉండాలని హెచ్చరించింది. వారివురు సమర్పించిన ప్రమాణ పత్రాలను జస్టిస్ హిమా కోహ్లీ, జస్టిస్ అహసనుద్దీన్ అమానుల్లా నేతృత్వంలోని ధర్మాసనం తిరస్కరించింది. ఈ కేసులో తాము ఉదారంగా వ్యవరించలేమంటూ స్పష్టంచేసింది. పతంజలి ధిక్కరణ కేసులో బుధవారం విచారణ సందర్భంగా న్యాయమూర్తులు మరికొన్ని కీలక వ్యాఖ్యలు చేశారు. మీరు కోర్టు పట్ల ఏ విధంగా అయితే అలక్ష్యంగా వ్యవహరించారో.. అలానే మీ క్షమాపణ పట్ల మేమెందుకు వ్యవహరించకూడదు? మీ క్షమాపణ మీద మాకు నమ్మకం లేదు. దాన్ని తిరస్కరిస్తున్నాం అని ధర్మాసనం పేర్కొంది. తమకు క్షమాపణలు చెప్పడానికి ముందే వారు తమ అఫిడవిట్లనను మీడియాకు పంపారు. నిన్న రాత్రి 7.30 గంటల వరకు అవి మాకు అప్‌లోడ్ అవ్వలేదు. దీనిబట్టి ప్రచారం కోరుకుంటున్నారని అర్థం అవుతోందని ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఇది కేవలం ఒక ఎఫ్ఎంసీజీ కంపెనీకి సంబంధించిన వ్యవహారం కాదని, న్యాయస్థానం ఆదేశాలను ఉల్లంఘిస్తే ఏం జరుగుతుందనే విషయం సమాజంలోకి వెళ్లాల్సిన అవసరం ఉందని పేర్కొంది. తప్పుదోవ పట్టించే ప్రకటనల విషయంలో చర్యలు తీసుకోనందుకు ఉత్తరాఖండ్ లైసెన్సింగ్ అథారిటీని సైతం మందలించింది. పదే పదే ఉల్లంఘనలు జరుగుతున్నా హెచ్చరించి విడిచిపెట్టడం తప్ప అధికారులు చర్యలు తీసుకోకుండా ఎందుకు మిన్నకుండిపోయారని ప్రశ్నించింది. లైసెన్సింగ్ అథారిటీలో ఉన్న ముగ్గురు అధికారులను ఇప్పుడే సస్పెండ్ చేయాలని ధర్మాసనం పేర్కొంది. పతంజలి తరఫు సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ ధర్మాసనం ముందు మాట్లాడుతూ.. జీవితంలో మనుషులు తప్పులు చేస్తుంటారు. అయితే, అటువంటి కేసుల్లో వ్యక్తులు బాధపడాల్సిన అవసరం ఉందని అన్నారు. దీనికి ప్రతిస్పందించిన అత్యున్నత న్యాయస్థానం న్యాయవాదిని మందలించింది. మేం అంధులు కాదు.. ఈ విషయంలో ఉదారంగా వ్యవహరించాలనుకోవడం లేదు అని ధర్మాసనం బదులిచ్చింది. పతంజలి డయాబెటిస్, ఆస్తమా వంటి వ్యాధులను ఆయుర్వేదిక్ మందులు, యోగాతో పూర్తిగా నయం చేస్తుందని అడ్వటైజింగ్ చేయడాన్ని ఇండియన్ మెడికల్ కౌన్సిల్ తప్పుబట్టింది. రామ్ దేవ్ బాబా మెడిసిన్ వాడకంపై వ్యతిరేకంగా సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారని కోర్టుకు ఫిర్యాదు చేసింది. రామ్‌దేవ్‌పై భారత శిక్షాస్మృతి లోని 188, 269, 504 సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.గతంలో కోవిడ్ -19 వ్యాక్సినేషన్‌కు వ్యతిరేకంగా పతంజలి వ్యవస్థాపకులు రామ్ దేవ్ బాబా క్యాంపెయిన్ నిర్వహించిందని ఆరోపిస్తూ సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. పతంజలి ఆయుర్వేదిక్

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA



## ద్వేషించినా సరే ప్రేమించాలి!

'ప్రేమ అనేది లావాదేవీ కాదు..ఇచ్చిపుచ్చుకోవడానికి. మనల్ని ప్రేమించకున్నా మనం ప్రేమించడమే నిజమైన ప్రేమ. ఇదే అంశాన్ని భావోద్వేగభరితంగా 'లవ్‌గురు' చిత్రంలో ఆవిష్కరించాం' అన్నారు విజయ్ ఆంటోని. ఆయన కథానాయకుడిగా వినాయక్ వైద్యనాథన్ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం ఈ నెల 11న మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూషన్ ద్వారా ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సందర్భంగా విజయ్ ఆంటోని పంచుకున్న సినిమా విశేషాలు.. ప్రేమను విభిన్న కోణంలో ఆవిష్కరించే చిత్రమిది. ఈ సినిమా చూశాక జీవిత భాగస్వామిని ప్రేమించడం ఎలాగో నేర్చుకుంటారు. ఓ జంట పెళ్లి చేసుకుంటారు.



## రవన్న దావత్ ఇస్తుండు..

జయాపజయాలతో నిమిత్తం లేకుండా వరుసపెట్టి సినిమాలు చేసుకుంటూ వెళ్లడం రవితేజ ట్కస్టైల్. ఆయన కెరీర్‌లో ప్రతిష్టాత్మకంగా చెప్పుకునే 75వ చిత్రానికి రంగం సిద్ధమైంది. రచయిత భాను భోగవరపుని దర్శకునిగా పరిచయం చేస్తూ, సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు. వచ్చే ఏడాది సంక్రాంతికి విడుదల కానున్న ఈ సినిమా పోస్టర్‌ని ఉగాది సందర్భంగా విడుదల చేశారు. ఓ జాతరను ఎస్టాబ్లిష్ చేస్తూ సృజనాత్మకంగా ఈ పోస్టర్‌ని మేకర్స్ డిజైన్ చేశారు. ఇది రవితేజ 75వ చిత్రం అని తెలిపే విధంగా ఈ పోస్టర్‌లో కళ్లద్దాలపై 'ఆర్‌టీ 75' అని రాయడం విశేషం. అలాగే తెలంగాణ మాండలీకంలో 'రవన్న దావత్ ఇస్తుండు.. రెడీ అయిపోండ్రి.. హ్యాపీ ఉగాది రా బయ్' అని రాసి ఉండటం గమనార్హం. పోస్టర్ పోకడను బట్టి ఇది తెలంగాణ నేపథ్యంతో కూడిన సినిమా అని తెలుస్తున్నది.





## కమిటీ కుర్రాళ్ల హంగామా

ఓ వైపు నటన, మరో వైపు చిత్ర నిర్మాణం అంటూ బిజీబిజీగా ఉంటున్నది మెగా డాటర్ నిహారిక కొణిదెల. ఆమె సమర్పణలో యదు వంశీ దర్శకుడిగా, పద్మజ కొణిదెల, జయలక్ష్మి అడపాక నిర్మిస్తున్న చిత్రానికి 'కమిటీ కుర్రాళ్లు' అనే పేరును ఖరారు చేశారు. సందీప్ సరోజ్, యశ్వంత్ పెండ్యాల, ఈశ్వర్ రాచిరాజు, త్రినాథ్‌వర్మ, ప్రసాద్ బెహరా, మణికంఠ పరసు, లోకేశ్ కుమార్ పరిమి, శ్యామ్ కల్యాణ్, రఘునందన్, శివకుమార్ మట్ట, అక్షయ్ శ్రీనివాస్, శరణ్య సురేశ్, తేజస్విరావు, టీన శ్రావ్య, విషిక, షణ్ముఖి నాగుమంత్రి ప్రధాన పాత్రధారులు.

## వెంకీ క్రైమ్ ఎంటర్‌టైనర్



ఎఫ్-2, ఎఫ్-3 చిత్రాలతో ప్రేక్షకులకు చక్కటి వినోదాన్ని అందించారు అగ్ర హీరో వెంకటేష్, దర్శకుడు అనిల్ రావిపూడి. తాజాగా వీరిద్దరి కాంబినేషన్‌లో ఓ క్రైమ్ ఎంటర్‌టైనర్ రాబోతున్నది. ఉగాది సందర్భంగా మంగళవారం సినిమా ప్రకటన వెలువడింది. ఈ చిత్రాన్ని శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై అగ్ర నిర్మాత దిల్ రాజు సమర్పణలో శిరీష్ నిర్మించనున్నారు.

## రెడ్ డ్రెస్ లో సాన్య మల్హోత్రా అందాలు అదుర్స్

# ముగిసిన రాజీవ్ రతన్ అంత్యక్రియలు

ఘనంగా నివాళులర్పించిన సిఎం రేవంత్

అధికార లాంచనాలతో జూబ్లీ హిల్స్ మహా ప్రస్థానంలో

బౌతిక కాయానికి అంత్యక్రియలు



**హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :**

గుండెపోటుతో హఠాన్మరణం పొందిన సీనియర్ ఐపీఎస్ అధికారి రాజీవ్ రతన్ బౌతికకాయానికి అంత్యక్రియలు ముగిశాయి. జూబ్లీహిల్స్‌లోని మహాప్రస్థానంలో ప్రభుత్వ అధికార లాంఛనాలతో ఆయన అంత్యక్రియలను నేడు నిర్వహించారు. అంతిమ సంస్కారా లకు సీఎం రేవంత్ రెడ్డి సహా పలువురు మంత్రులు హాజరై నివాళులు అర్పించారు. రాజీవ్ రతన్ కుటుంబసభ్యులను ముఖ్యమంత్రి ఓదార్చారు.

# ఎమ్మెల్యే సంజయ్‌కు కెసిఆర్ పరామర్శ

**జగిత్యాల,అక్షిత ప్రతినిధి :**

జగిత్యాల బీఆర్ఎస్ ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌ను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పరామర్శించారు. ఈ సందర్భంగా సంజయ్ కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని ఇచ్చారు. ఎమ్మెల్యే తండ్రి, ప్రముఖ న్యాయవాది హనుమంతరావు(85) ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందిన సంగతి తెలిసిందే. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో హనుమంతరావు న్యాయవాదిగా పనిచేశారు. ఎంతోమంది పేదలకు న్యాయ సహాయం అందించారు. ఇక కేసీఆర్ వెంట హరీశ్‌రావు, వేముల ప్రశాంత్ రెడ్డితో పాటు పలువురు నాయకులు ఉన్నారు.

# కొప్పులకు సింగరేణిలో నిరసన సెగ

**పెద్దపల్లి,అక్షిత ప్రతినిధి :**

మాజీ మంత్రి, బీఆర్ఎస్ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ కు నిరసన సెగ తగిలింది. రామగుండం సింగరేణి ఏరియా గోదావరిఖని 1వ బొగ్గు గనిపై ఎన్నికల ప్రచారానికి వెళ్లారు కొప్పుల. కార్మికులను కలిసి ఓట్లు అడిగేందుకు వెళ్లిన కొప్పులను సమస్యలపై నిలదీశారు మహిళా కార్మికులు.సింగరేణిలో మహిళా కార్మికులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అధికారంలో ఉన్నప్పుడు సమస్యలు ఎందుకు పరిష్కరించలేదని ప్రశ్నించారు. సమస్యలు పరిష్కరించకుండా మళ్ళీ ఎలా ఓట్లు ఆడిగేందుకు వచ్చారని నిలదీశారు. దీంతో అక్కడి నుంచి వెనుదిరిగారు కొప్పుల ఈశ్వర్.పెద్దపల్లి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా కొప్పల ఈశ్వర్, కాంగ్రెస్ నుంచి గడ్డం వంశీ కృష్ణ పోటీ చేస్తున్నారు. బీజేపీ నుంచి గోమాస శ్రీనివాస్ పోటీ చేస్తున్న సంగతి తెలిసిందే.

# ఐపిఎల్ బెట్టింగ్ దందాపై పోలీసుల నిఘా

## మియాపూర్‌లో ఆన్‌లైన్ ముఠా పట్టివేత

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ఐపీఎల్ వచ్చిందంటే చాలు.. క్రీడాభిమానుల సందడి కన్నా బెట్టింగ్ రాయుళ్ల హంగామానే ఎక్కువైపోతుంది. రహస్యంగా బెట్టింగ్ దందాను నడిపిస్తూ.. లక్షల నుంచి కోట్ల దాకా భారీ మొత్తాన్ని పొగేసుకుంటున్నారు. అటు.. బెట్టింగ్స్ వేస్తున్న వాళ్లు రోడ్డుపాలవుతున్నారు. ఈ నేపథ్యంలోనే పోలీసులు రంగంలోకి దిగి.. బెట్టింగ్ ముఠాల ఆటకట్టే పనిలో నిమగ్నమయ్యారు. ఎక్కడ దాక్కున్నా.. వెతికి మరీ పట్టుకుంటున్నారు. ఈ క్రమంలోనే.. సైబరాబాద్ ఎస్ఓటీ పోలీసులు ఆల్‌లైన్ క్రికెట్ బెట్టింగ్ ముఠాను పట్టుకున్నారు. మొత్తం ఆరుగురి నిందితుల్ని అదుపులోకి తీసుకున్నారు. గుంటూరులోని నర్సారావు పేటకు చెందిన శాకమూరి వెంకటేశ్వరరావు అలియాస్ చిన్ను ఆద్వర్యంలో ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్ వ్యవహారం నడుస్తోంది. మియాపూర్ పీఎస్ పరిధిలోని మాతృశ్రీ నగర్‌లో ఉన్న శ్రీనిధ సర్వీస్ అపార్ట్‌మెంట్ అడ్డాగా ఈ బెట్టింగ్ కార్యకలాపాలు కొనసాగుతున్నట్టు సమాచారం అందింది. దీంతో.. పోలీసులు ఎంతో చాకచక్యంగా వ్యవహరించి, నిందితుల అడ్డాకు వెళ్లి రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. 'క్రికెట్ లైవ్ గురు', 'లక్కీ ఆన్‌లైన్ యాప్'ల ద్వారా ఈ బెట్టింగ్ నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. వారి వద్ద నుంచి 43,57,461 రూపాయలతో పాటు ల్యాప్ టాప్స్, కొన్ని మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.ఈ ఆన్‌లైన్ బెట్టింగ్‌లో 50 మంది దాకా ఫండర్స్ ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. ఇప్పుడు వారి ఆచూకీ కనుగొనే పనిలో నిమగ్నమయ్యారు. ఈ బెట్టింగ్ లావాదేవీల కోసం నిందితులు ఐదు బ్యాంక్ ఖాతాలను వినియోగించినట్లు తెలిసింది. ఈ ఐదు ఖాతాల్లో మూడున్నర లక్షలు ఉండగా.. ఆ మొత్తం అమౌంట్‌ని ఫ్రీజ్ చేసేశారు. నిందితుల్లో ప్రధాన నిందితుడైన వెంకటేశ్వరరావుని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.

# రోడ్డు ప్రమాదంలో పదిమందికి గాయాలు

**అనంతపురం, అక్షిత ప్రతినిధి :**

అనంతపురం జిల్లాలో రోడ్డు ప్రమాదంచోటు చేసుకుంది. ఓ బండి వైదర్‌ను ఢీకొని పంట పొలాల్లోకి దూసుకెళ్లింది. ఈ విషాదకర సంఘటన పామిడి మండలం గజరాంపల్లి వద్ద బుధవారం చోటు చేసుకుంది. ప్రమాదంలో పది మంది ప్రయాణికులు గాయపడ్డారు. గమనించిన స్థానికులు క్షతగాత్రులను హాస్పిటల్‌కు తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. కేసు నమోదు చేసి కేసు దర్యాప్తు చేపట్టారు. తృటిలో పెను ప్రమాదం తప్పడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# అడుగంటిన 'సాగరం'



**డెడ్ స్టోరేజికి చేరువలో**

**సాగర్, శ్రీశైలం రిజర్వాయర్లు**

**సాగు అటుంచితే తాగుకు కష్టాలు**

**జంట నగరాలకు పొంచి ఉన్న తాగునీటి గండం**

**జీరో లెవల్ నుంచి పుట్టంగండి వద్ద పంపింగ్**

**ప్రత్యామ్నాయ ఏర్పాట్లలో వాటర్ బోర్డు**

**నాగార్జున సాగర్, అక్షిత ప్రతినిధి :**

సాగర్ జలాశయం అడుగంటుతుంది. తీవ్ర వర్షాభావ పరిస్థితులతో జలాశయం వట్టిపోతుంది. మండుతున్న ఎండలతో నీటి నిల్వల పరిమాణం రోజు రోజుకు తగ్గిపోతుంది. జలాశయ నీటి మట్టం తగ్గు ముఖం పడుతుండడంతో తాగు నీటి ఇక్కట్లు ఎదురయ్యే ప్రమాదం పొంచి ఉంది. తెలుగు రాష్ట్రాల్లోని వేలాది గ్రామాలకు తాగునీటిని అందించిన సాగర్ జలాశయం అడుగంటుతోంది. దీంతో నాగార్జునసాగర్ లో ప్రమాదకర స్థాయి డెడ్ స్టోరేజికి నీటి నిల్వలు పడిపోతుండడంతో డేంజర్ బెల్స్ ను మోగిస్తోంది. సాగర్ కృష్ణా జలాలపై ఆధారపడి ఉండడంతో హైదరాబాద్ జంట నగరాలు, ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం జిల్లాలకు తాగునీటి గండం పొంచి ఉంది. తెలుగు రాష్ట్రాల వరప్రదాయినిగా ఉన్న నాగార్జునసాగర్ తీవ్ర వర్షాభావంతో వట్టి పోయింది.

ఆశించిన స్థాయిలో వర్షాలు లేక సాగర్ జలాశయం అడుగంటుతుంది.దీంతో నాగార్జునసాగర్ ఆయకట్టు కింద ఖరీఫ్, రబీ సీజన్ లో ప్రభుత్వం క్రాప్ హాలిడే ప్రకటించింది. మరోవైపు వేసవి కాలం ప్రారంభం కావడంతో సాగర్ కృష్ణా జలాలపై ఆధారపడిన హైదరాబాద్ జంట నగరాలు, ఖమ్మం, ఉమ్మడి నల్లగొండ జిల్లాల్లో నీటి మంచినీటి ఎద్దడి తీవ్రమవుతోంది. డెడ్ స్టోరేజ్‌కి చేరుకున్న నీటి మట్టం. 590 అడుగుల గరిష్ఠ నీటి స్థాయి మట్టం కలిగిన నాగార్జునసాగర్ రిజర్వాయర్ లో ప్రస్తుతం 511 అడుగుల నీటిమట్టంతో 133.7 టీఎంసీల నీరు ఉంది. సాగర్ డెడ్ స్టోరేజ్ 510 అడుగులు 131 టీఎంసిలుగా నిర్ణయించడం జరిగింది. అయితే డెడ్ స్టోరేజ్ కి కేవలం సాగర్ జలాశయం మూడు అడుగుల దూరంలోనే ఉంది. దీంతో నాగార్జునసాగర్‌లో ప్రమాద ఘంటికలు మోగుతున్నాయి. గత ఏడాది ఇదే సమయంలో 528.30 అడుగులతో 164 టీఎంసీల నీరు ఉంది. గత ఏడాదితో పోల్చితే నాగార్జునసాగర్ రిజర్వాయర్ లో 31 టీఎంసీల నీటి లభ్యత తక్కువగా ఉంది. గతంలో ఎన్నడూ లేని విధంగా నాగార్జునసాగర్ రిజర్వాయర్ లో నీటిమట్టం డెడ్ స్టోరేజ్ కి చేరుకుంటోంది. తాగు నీటి అవసరాల దృష్ట్యా ఇప్పటికే పాలేరు రిజర్వాయర్ కు నీటిని విడుదల చేస్తున్న పరిస్థితి విధితమే.

## తాగు నీటికి ... ఇక కష్టాలే

నాగార్జునసాగర్ రిజర్వాయర్ నుండి హైదరాబాద్ జంట నగరాలు ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం జిల్లాలకు తాగునీటి సరఫరా జరుగుతోంది. నాగార్జున సాగర్ ఎడమ కాలువ ద్వారా ఖమ్మం జిల్లా పాలేరు రిజర్వాయర్ ద్వారా తాగునీటిని అందిస్తున్నారు. సాగర్ రిజర్వాయర్ బ్యాక్ వాటర్ నుంచి పుట్టంగండి వద్ద ఎలిమినేటి మాధవరెడ్డి ఎత్తిపోతల పథకం ద్వారా రెండు మోటార్లతో 900 క్యూసెక్కుల నీటిని అక్కంపల్లి రిజర్వాయర్ కు పంపింగ్ చేస్తున్నారు. ఇక్కడి నుంచి జంట నగరాలకు 550 క్యూసెక్కులు, ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 597 గ్రామాలకు రోజుకు 25 క్యూసె క్కుల తాగునీటిని సరఫరా చేయాల్సి వస్తోంది. ప్రస్తుతం నాగార్జున సాగర్ రిజర్వాయర్ లో నీటి లభ్యత తక్కువగా ఉండడంతో తాగునీటికి ప్రమాదం పొంచి ఉంది. సాగర్ నీటిమట్టం డెడ్ స్టోరేజ్ కి చేరువలో ఉంది. డెడ్ స్టోరేజీకి ఎగువన ఉన్న కేవలం రెండు టీఎంసీల నీరు మాత్రమే ఉంది. ప్రస్తుతం అయితే ఏప్రిల్ నెల వరకు ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని రిజర్వాయర్లలో తాగునీటికి సరిపడా నీరు ఉంది. మే, జూన్, జూలై మూడు నెలలకు తాగునీటికి కటకట ఏర్పడే పరిస్థితి ఉంది. జీరో లెవల్ నుంచి పుట్టంగండి వద్ద పంపింగ్ హైదరాబాద్ జంట నగరాలకు మంచినీటి సరఫరాను ప్రస్తుతం పుట్టంగండి



ఎత్తిపోతల పథకం ద్వారా జరుగుతోంది. 510 అడుగుల డెడ్ స్టోరేజికి దిగువకు నీటిమట్టం పడిపోతే పంపింగ్ కష్టమే అవుతుంది. నీటి మట్టాలు 510 అడుగుల దిగువనకు చేరినప్పుడు బ్యాక్ వాటర్ వద్ద జీరో పాయింట్ నుంచి డ్రెడ్జింగ్ ప్రక్రియతో భారీ మోటార్లతో పంపింగ్ చేసేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. మరోవైపు 1450 కోట్ల రూపాయలతో సుంకిశాల వద్ద మూడోదశ పైపు పనులు కూడా కొనసాగుతున్నాయి. మంచినీటి ఎద్దడిని నివారించేందుకు అత్యవసర పనులను చేపడుతున్నారు. మరోవైపు ఏపీ తాగునీటి అవసరాలకు ఐదు టీఎంసీల నీటిని కుడి కాలువ ద్వారా విడుదల చేస్తున్నారు. దీంతో రెండు రోజుల్లో డెడ్ స్టోరేజ్ కి చేరుకునే ప్రమాదం ఉంది. భవిష్యత్ అవసరాలకు శ్రీశైలం, జూరాల ప్రాజెక్టు నుంచి నీటిని తీసుకునే అవకాశం కూడా లేదు. ఇప్పటికే ఆ రెండు ప్రాజెక్టులు వట్టిపోయి ఉన్నాయి. మరో మూడు నెలల పాటు తాగునీటి అవసరాలు ఎలా తీర్చుకోవాలన్న దానిపై అధికారులు తలలు పట్టుకుంటున్నారు. డెడ్ లెవెల్‌కు చేరువలో శ్రీశైలం జలాశయం అటు నంద్యాల జిల్లా రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు సాగు త్రాగు నీరందించే శ్రీశైలం జలాశయం ఇప్పుడు నీటి నిల్వలు తగ్గిపోయి వెలవెలబోతుంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు అవసరమైన 215 టీఎంసీలకు గాను.. ఇప్పుడు మిగిలింది 34 టీఎంసీల నీరు మాత్రమే నిల్వ ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఇక ఈ ఎండాకాల సీజన్‌లో రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు తాగు నీటికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవలసిన పరిస్థితి దాపురించనుంది.

## శ్రీశైలం పూర్తి స్థాయి సామర్థ్యం 215 టీఎంసీలు

శ్రీశైలం జలాశయంలో గత ఏడాది ఏప్రిల్ 8 ఇదే సమయానికి 805.80 అడుగులుగా 31.9380 టీఎంసీ నీరు ఉంది. అయితే ప్రస్తుతం నీటిమట్టం 810.70 అడుగులుగా ఉంది. శ్రీశైలం జలాశయం పూర్తి స్థాయి నీటిమట్టం 885 అడుగులు. కాగా ప్రస్తుతం 809.90 అడుగులుగా ఉంది. పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 215 టీఎంసీలు కాగా ప్రస్తుతం 34.2438 టీఎంసీలుగా నమోదైంది. అయితే శ్రీశైలం జలాశయం ప్రస్తుతం నీరులేక అడుగంటిపోయింది. ఏపీ, తెలంగాణలోని వేలాది గ్రామాలకు తాగునీటిని అందించిన నాగార్జునసాగర్ అడుగంటుతోంది. దీంతో సాగర్లో ప్రమాదకర స్థాయి డెడ్ స్టోరేజీకి నీటి నిల్వలు పడిపోతున్నాయి. సాగర్, కృష్ణా జలాలపై ఆధారపడిన హైదరాబాద్ జంట నగరాలు, ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం జిల్లాలకు తాగునీటి గండం పొంచి ఉంది. ఏపీ, తెలంగాణకు వరప్రదాయినిగా ఉన్న నాగార్జునసాగర్ తీవ్ర వర్షాభావంతో వట్టి పోయింది. ఆశించిన స్థాయిలో వర్షాలు లేక అతి వేగంగా నిండుకుంటోంది. దీంతో సాగర్ ఆయకట్టు కింద వానాకాలం, యాసంగ్ సీజన్లో ప్రభుత్వం క్రాప్ హాలిడే ప్రకటించింది. మరోవైపు వేసవి ప్రారంభం నుంచే సాగర్, కృష్ణా జలాలపై ఆధారపడిన హైదరాబాద్ జంట నగరాలు, ఖమ్మం, ఉమ్మడి నల్లగొండ జిల్లాల్లో మంచినీటి ఎద్దడి తీవ్రం అయ్యింది. ప్రస్తుతానికి పుట్టంగండి నుంచీ పంపింగ్ కొనసాగుతున్నా త్వరలోనే జీరో లెవలు పడిపోయే ప్రమాదం ఉంది. అందుకని వాటర్ బోర్డు అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నారు. ఇక.. గత ఏడాదితో వాటర్ లెవల్స్ కంపేర్ చేస్తే ఈ సారి వేగంగా నీటి నిల్వలు అడుగంటడం కనిపిస్తోంది.

## జీరో లెవల్ నుంచి

## పుట్టంగండి వద్ద పంపింగ్

హైదరాబాద్ జంట నగరాలకు ప్రస్తుతంపుట్టంగండిఎత్తిపోతల పథకం మంచినీటి సరఫరా జరుగుతోంది. 510 అడుగుల డెడ్ స్టోరీకి దిగవకు నీటిమట్టంపడిపోతే పంపింగ్ కష్టమే అవుతుంది. నీటి మట్టాలు510 అడుగుల దిగువకు చేరినప్పుడు బ్యాక్ వాటర్ వద్ద జీరో పాయింట్ నుంచి డ్రెడ్జింగ్ ప్రక్రియతో భారీమోటార్లతో పంపింగ్ చేసేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. మరోవైపు 1450 కోట్ల రూపాయలతో సుంకిశాల వద్ద మూడోదశ పైపు పనులుకూడా కొనసాగుతున్నాయి. మంచినీటి ఎద్దడిని నివారించేందుకు అత్యవసర పనులను చేపడుతున్నారు.

## డెడ్ లెవెల్ కు చేరువలో శ్రీశైలం

శ్రీశైలం జలాశయం డెడ్ లెవెల్ కు చేరువలో ఉంది.అటు నంద్యాల జిల్లాతో పాటు.. ఏపీ, తెలంగాణ రాష్ట్రాల ప్రజలకు సాగు, తాగునీరందించే శ్రీశైలం జలాశయం ఇప్పుడు నీటి నిల్వలు తగ్గిపోయి వెలవెలబోతుంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు అవసరమైన 215 టీఎంసీలకు గాను.. ఇప్పుడు మిగిలింది కేవలం 34 టీఎంసీల నీరు మాత్రమే ఉన్నట్టు అధికారులు చెబుతు న్నారు. ఇక.. ఈ ఎండాకాల సీజన్లో రెండు రాష్ట్రాల ప్రజలు తాగు నీటికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవలసిన పరిస్థితి ఏర్పడనుంది.

## ఏపీ తాగునీటికి...

ఆంధ్ర ప్రదేశ్ తాగునీటి అవసరాలకు ఐదు టీఎంసీల నీటిని కుడి కాలువ ద్వారా విడుదల చేస్తున్నారు. దీంతో తొందర్లోనే డెడ్ స్టోరేజీకి చేరుకునే ప్రమాదం ఉందని అధికారులు అంటున్నారు. భవిష్యత్ అవసరాలకు శ్రీశైలం, జూరాల ప్రాజెక్టు నుంచి నీటిని తీసుకునే చాన్స్ కూడా లేదు. ఇప్పటికే ఆ రెండు ప్రాజెక్టులు వట్టిపోయి ఉన్నాయి. మరో మూడు నెలల పాటు తాగునీటి అవసరాలు ఎలా తీర్చుకోవాలనే దానిపై అధికారులు తర్జనభర్జన పడుతున్నారు. ఇదిలా ఉంటే కృష్ణా జలాలపై ఆధారపడిన శ్రీశైలం, సాగర్ జలాశయాలకు తోడు ఎగువన ఉన్న జలాశయాల్లోనూ నీటి నిల్వల పరిస్థితి అంతంత మాత్రంగానే ఉంది. ఆయా నీటి వనరుల పరిస్థితులను ఉంచుకొని ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో ? సాగు అటుంచితే తాగు నీటి గండ%శీ% నుంచి ఎలా గట్టెక్కాలో? కర్ణాటక తాగు నీటి కష్టాలు మనకు రాకముందే ఉన్న నీటిని జాగ్రతగా ...పొదుపుగా వాడుకుని ఎండాకాలం గట్టెక్కాల్సి ఉంది.

Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

ఆరోగ్యాన్ని కాపాడుకొని దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలి




వార్త 8లో

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY



తెలంగాణ దిక్సూచి
గురువారం, 11 ఏప్రిల్ 2024
పేజీలు : 8

# పకడ్బందీగా ఎన్నికల ఏర్పాట్లు

## పంపిణీ, రిసెప్షన్ కేంద్రాల్లో అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలి కలెక్టర్ హరి చందన





**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

లోక సభ ఎన్నికల సందర్భంగా ఏర్పాటు చేయనున్న ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రం,రిసెప్షన్ కేంద్రాల్లో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి చందన ఆదేశించారు. బుధవారం ఆమె మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రం, రిసెప్షన్ కేంద్రాన్ని, ఈవీఎంలు భద్రపరిచే స్ట్రాంగ్ రూములను, ఈవీఎంల కమీషనింగ్...మిగతా 2లో



# పూలే జీవితం ఆదర్శ ప్రాయం

వార్త 8లో

# రంజాన్ శభాకాంక్షలు తెలిపిన మంత్రి కొండా సురేఖ

**వరంగల్, అక్షిత బ్యూరో:**



రంజాన్ పండుగ (ఈద్-ఉల్-ఫితర్) ను పురస్కరించుకొని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖ ముస్లిం సోదర, సోదరీమణులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ మాసం సందర్భంగా చేపట్టే ఉపవాస దీక్షలు, ఖురాన్ పఠనం, పేదవారికి దానం వంటి కార్యక్రమాలు స్వీయ క్రమశిక్షణను, జీవితం పట్ల సానుకూల దృక్పథాన్ని కలిగిస్తాయని మంత్రి అన్నారు. మనుషుల్లో సహనం, కరుణ, త్యాగం, పరోపకారం వంటి మానవీయ విలువలను రంజాన్ పండుగ పెంపొంది స్తుందని మంత్రి తెలిపారు. ముస్లింల సంక్షేమా నికి, వారి వికాసానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని మంత్రి సురేఖ స్పష్టం చేశారు.

# ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు -మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**ఖమ్మం / అక్షిత బ్యూరో :**

ఖమ్మం నియోజకవర్గం మరియు ఖమ్మం జిల్లా ముస్లిం సోదరులకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. నెలరోజుల కఠిన ఉపవాస దీక్షల అనంతరం జరుపుకునే రంజాన్ పండుగను ముస్లిం సోదరులు తమ కుటుంబ సభ్యులు బంధుమిత్రులతో సంతోషంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈద్-ఉల్-ఫితర్ సందర్భంగా ముస్లిం సోదరులు అల్లా దీవెనలు నిండుగా అందుకోవాలని అభిలషించారు మతసా మరస్యానికి తెలంగాణ రాష్ట్రం నిలువెత్తు నిదర్శనమని రంజాన్ మాసం సందర్భంగా నెలరోజుల కఠిన ఉపవాస దీక్షతో క్రమశిక్షణ ఆధ్యాత్మిక చింతన దాతృత్వం ప్రేమ దయ సోదర భావం ఐక్యతను పెంపొందించాలని ఆకాంక్షించారు.



# విలువ ఆధారిత ఉత్పత్తులపై శిక్షణ

వార్త 8లో

# ఓటింగ్ శాతం పెంచేందుకు ప్రజల్లో అవగాహన కల్పించాలి



వార్త 2లో



# శ్రీ రంగనాథ స్వామి దేవాలయంలో నిర్వహించిన ఉగాది ఉత్సవాలలో పాల్గొన్న పలువురు ప్రముఖులు

వార్త 8లో

# ఓటింగ్ శాతం పెంచేందుకు ప్రజల్లో అవగాహన కల్పించాలి

## పిడబ్ల్యుడి, ట్రాన్స్ జెండర్స్ లకు ఓటుపై అవగాహన కల్పించాలి

## ఎఫ్ ఎస్ టి,స్ ఎస్ టి ,విఎస్ టి, టీంలు బాగా పని చేయాలి

## హీట్ వేవ్ ఉన్న నేపథ్యంలో ఎన్నికల సిబ్బంది జాగ్రత్తలు పాటించాలి

## జిల్లా కలెక్టర్ దాసరి హరి చందన

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

సూర్యాపేట జిల్లా కలెక్టరేట్లో ని మీటింగ్ హాల్లో పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి సూర్యాపేట జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట రావుతో కలిసి నల్గొండ జిల్లా, సూర్యాపేట జిల్లాకు చెందిన ఎస్పీలు, అదనపు కలెక్టర్లు,సూర్యాపేట జిల్లా ఏఆర్వోలు,నోడల్ ఆఫీసర్స్,సెక్టోరియల్ ఆఫీసర్స్ తో నల్గొండపార్లమెంట్ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ దాసరి హరి చందన“ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎన్నికల గడువు సమీపిస్తున్న తరుణంలో ఎన్నికల ప్రక్రియలో పాల్గొనే అధికారు లు, సిబ్బంది జాగ్రత్తగా ఉండాలని ఆమె సూచిం చారు. విభాగలవారీగా సూర్యాపేట జిల్లా పరిధి లోని మూడు నియోజకవర్గాల ఏఆర్ఓ లను నోడల్ ఆఫీసర్లు,సెక్టోరియల్ అధికారులను ఎన్నిక ల నిర్వహణ పనుల గురించి అడిగి తెలుసు కున్నారు. సోషల్ మీడియా ఎస్ ఎస్ టి, వి ఎస్ టి నోడల్ ఆఫీసర్స్ యాక్టివ్ గా ఉండాలని కోరారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో సమస్యాత్మకంగా ఉన్న పోలింగ్ కేంద్రాలపై దృష్టి సారించాలని చెప్పారు. 18వ తేదీ నుండి నామినేషన్ల ప్రక్రియ మొదలవుతుందని, ఈలోపే ట్రాన్స్ జెండర్స్, పిడబ్ల్యుడి ల తో ఓటరు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్ వద్ద కనీస సౌకర్యాలు అయిన తాగునీరు మరుగుదొడ్లు నీడ ఎండను తట్టుకునే విధంగా అవసరమైతే కూలర్స్ ఉండేలా చూడాలన్నారు. పోలింగ్ స్టేషన్ లకు సంబంధించి రాండమైజేషన్ ప్రక్రియ పూర్తయిందని, ఈవీఎంల తనిఖీ సైతం పూర్తి చేశామని, ఈ విషయంలో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. నామినేషన్ ప్రక్రియ అయిపోయిన తర్వాత హోమ్ ఓటింగ్ ప్రక్రియ మొదలవుతుందని, హోమ్ ఓటింగ్ పై పిడబ్ల్యుడి, 85 సంవత్సరాలు నిం డిన ఓటర్లలో చైతన్యం తీసుకురావాలని అన్నారు. హీట్ వేవ్ ఉన్న నేపథ్యంలో పోలింగ్ సిబ్బంది జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా సూర్యాపేట జిల్లా పరిధిలో ఉన్న మూడు నియోజకవర్గాలలో నియోజకవర్గాల వారిగా ఉన్నఓటర్లు? పోలింగ్ స్టేషన్స్,ఎన్నికల నిర్వహణ ప్రక్రియ ఏ విధంగా చేస్తున్నామనే విషయాలకు సంబంధించి సూర్యాపేట స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సిహెచ్ ప్రియాంక నల్గొండ పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ దాసరి హరిచందనకు వివరించారు. సమావేశం అనంతరం సూర్యాపేట జిల్లా కలెక్టరేట్లో ఏర్పాటుచేసిన ఎలక్షన్ ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రూమ్, మీడియా సెంటర్, సోషల్ మీడియా పోస్ట్ ట్రైనింగ్ సెంటర్, బ్యాంకు ట్రాన్సాక్షన్ మోనిటరింగ్ సెల్ లను సందర్శించి పనితీరును పరిశీలించారు. సూర్యాపేట జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు, సూర్యాపేట జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే, నల్గొండ జిల్లా ఎస్పీ చందనా దీప్తి,సూర్యాపేట జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సిహెచ్ ప్రియాంక, రెవిన్యూ అదనపు కలెక్టర్ పుష్పలత,నల్గొండ రెవిన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, నల్గొండ జిల్లా డిప్యూటీ డిఈఓ నటరాజ్, సూర్యాపేట ఏఎస్పీ నాగేశ్వరరావు హాజరయ్యారు.

# పకడ్బందీగా ఎన్నికల ఏర్పాట్లు





(మొదటి పేజీ తరువాయి)

రూములను పరిశీలించారు .ఈ వి ఎం లు భద్రపరిచే స్ట్రాంగ్ రూముల వద్ద ఏర్పాటు చేయాల్సిన సీసీ కెమెరాలు, భద్రత ఏర్పాట్లు, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ అధికారులకు పలు సూచనలను చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇక్కడే డిఆర్ సి కేంద్రాలను, స్ట్రాంగ్ రూములు ఏర్పాటు చేసిన విషయాన్ని తెలుసుకొని గతంలోని అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే వాటి పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. జిల్లా కలెక్టర్ తో పాటు, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మిర్యా లగూడ ఆర్డీవో శ్రీనివాస్ రావు, డిఎస్పి రాజశేఖర్ రాజు, తహసిల్దార్ హరిబాబు తదితరులు ఉన్నారు.

# నీటి ఎద్దడి నివారణకు తగినన్ని నిధులు

## ప్రధాన కార్యదర్శి శాంతికుమారి

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి:**

రాష్ట్రంలో తాగునీటి పరిస్థితి, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, పాఠశాలల్లో అత్యవసర నిర్వహణ పనులు, వడదెబ్బ నివారణ చర్యలపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఈరోజు జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిం చారు. రాష్ట్రంలో తాగునీటి పరిస్థితిని నిశితంగా పరిశీలించి, నిరంతరాయంగా నీటి సరఫరా జరిగేలా అద్భుతమైన టీమ్ వర్క్ చేసినందుకు జిల్లా కలెక్టర్లను ఆమె అభినందించారు. వేసవిలో నీటి ఎద్దడి నివారణకు కలెక్టర్ల వద్ద తగినన్ని నిధులు అందుబాటులో ఉంచామని ఆమె అన్నారు. వర్షాకాలం ప్రారంభమయ్యే వరకు ఇదే విధమైన నిఘా కొనసాగించాలని, ప్రతిరోజూ పరిస్థితిని పర్యవేక్షించాలని ఆమె కలెక్టర్లను కోరారు. ప్రతి ఇంటికి సరిపడా నీటి సరఫరా ఉండేలా మొదటి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. తాగునీటి పరిస్థితిని పర్యవేక్షించేందుకు నియమించిన ప్రత్యేక అధికారులు గ్రామాలను సందర్శించి నీటి సరఫరాలో జరుగుతున్న అంతరాయాల వివరాలను నేరుగా ప్రజల నుండి అడిగి తెలుసుకోవాలని ఆమె సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి తెలిపారు. ఈ కేంద్రాల్లో తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, దాన్యం శుభ్రపరిచే యంత్రాలు, టార్పాలిన్లు ఏర్పాటు చేశామన్నారు. పాఠశాలల్లో అత్యవసరంగా చేపట్టాల్సిన మరమ్మత్తు పనులపై ఆమె ప్రస్తావిస్తూ. నిధులు కూడా విడుదల య్యాయని, పనులు ప్రారంభించేందుకు ఎన్నికల సంఘం నుంచి అవసరమైన అనుమతులు కూడా రావడంతో పనులు వేగవంతం చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. రాష్ట్రంలో నెలకొన్న వేడిగాలులపై జిల్లా టాస్కోర్స్ కమిటీలను ఏర్పాటు చేసి కమ్యూనిటీ హెల్త్ వర్కర్లు, మెడికల్ ఆఫీసర్లు, సూపర్వైజరీ సిబ్బందికి అవగాహన





కల్పించామన్నారు. ఆరోగ్య సదుపాయాలను పెంచడంతోపాటు వేడిగాలుల ఎక్కువ గా ఉన్న సమయంలో చేయకూడని పనులు, తీసుకోవాల్సిన జాగ్రత్తల పై ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నామన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో ప్రిన్సిపల్ సెక్రటరీ పీఆర్ అండ్ ఆర్డీ సందీప్ కుమార్ సుల్తానియా, విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బీ వెంకటేశం, సీడీఎంఏ దివ్య, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్, సుదర్శన్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.




# సాయిబాబా ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి:**

గచ్చిబౌలి డివిజన్ లోని ఖాజాగూడ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో ఈ నెల 13 న చేవెళ్లలో కేసిఆర్ అధ్యక్షతన నిర్వహించనున్న చేవెళ్ల భారీ బహిరంగ సభకు సన్నాహకంగా తమ ముఖ్య నాయకులు కార్యకర్తలతో గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా సమీక్ష సమావేశం నిర్వహించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని గచ్చిబౌలి డివిజన్ నుండి భారీ సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు చేవెళ్ల కు తరలి వచ్చి బిఆరెస్ పార్టీ సమావేశాన్ని విజయవంతం చేయాలనీ కోరారు.



# హస్తినాపురంలో తాగుబోతుల వీరంగం

## రెండు కుటుంబాలను చంపుతామని భీబత్సం సృష్టించిన దుండగులు

## 100కు కాల్ చేయడంతో అదుపులోకి తీసుకున్న పోలీసులు







**హస్తినాపురం, అక్షిత ప్రతినిధి :**

హస్తినాపురం డివిజన్ షిర్డిసాయినగర్ కాలనీలో 15 మంది తాగుబోతులు పండగపూట భీబత్సం సృష్టించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు తాగుతూ అక్కడే అద్దెకు ఉన్న రెండు కుటుంబాలను చంపుతామని వీరంగం సృష్టించారు. దీంతో ఆ కుటుంబాలు తలుపులు వేసుకుని సాయంత్రం వరకు బయటకు వెళ్లకుంటా బిక్కుబిక్కుమంటూ గడిపారు. సంచలనం సృష్టించిన ఈ సంఘటన బుధవారం చోటు చేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం. మర్రిగూడకు చెందిన యాదయ్యగౌడ్ కుటుంబం షిర్డిసాయినగర్ కాలనీలోని ఓ ఇంట్లోకి 3నెలల క్రితం అద్దెకు వచ్చారు. వచ్చినప్పటి నుంచి ఇంటి యజమానితో గొడవలు పడుతున్నారు. దీంతో యజమాని ఇళ్లు కాళీ చేయాలని సూచించాడు. దీంతో పై పోర్షన్లో అద్దెకు ఉంటున్న భరత్కుమార్, సైదాచారి కుటుంబాలపై యాదయ్య క్షక్ష పెంచుకున్నాడు. వారి వల్లనే ఓనర్ ఇళ్లుకాళీ చేయమన్నాడని ఆగ్రహిస్తూ తన స్నేహితుడు శేఖర్ రెడ్డి మరికొందరితో కలిసి సోమవారం రాత్రి సమీపంలో ఉన్న భరత్ కుమార్ ఇంటర్నెట్ సెంటర్ కు వెళ్లి కంప్యూటర్లను ధ్వంసం చేయడంతో పాటు కులం పేరుతో తీవ్రంగా దుషించారు, చంపేస్తామని బెదిరించారు. దీంతో స్థానికులు అడ్డుకుని సర్దిచెప్పి పంపించారు. తిరిగి ఉదయాన్నే మరో గుంపును పోగేసుకున్న యాదయ్య ఉదయం 11గంటల నుంచే ఇంటి ముందు పదుల సంఖ్యలో మద్యబాటిళ్లను తెచ్చుకుని పూటుగా సేవించారు. పైన ఉన్న రెండు కుటుంబాల్లో ఎవరైనా కిందికి వస్తే చంపేస్తామని నానా రభస చేశారు. ఎంతకు బయటకు రాకపోవడంతో తలుపులు పగలగొట్టే యత్నం చేశారు. దీంతో స్థానికులు 100 నెంబర్కు ఫోన్ చేశారు. సంఘటనా స్థలానికి పోలీసులు చేరుకోగానే దుండగులు పారిపోయారు. యాదయ్యగౌడ్, అతడి భార్య అరుణ, శేఖర్ రెడ్డి తదితరులపై ఎల్బీనగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. కాగా తన కులాన్ని, జాతిని అవమానిస్తూ దాడి చేసిన వ్యక్తులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని బాధితులు భరత్కుమార్ కోరారు. సంఘటనపై షిర్డిసాయినగర్ కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మహిళలని కూడా చూడకుండా అడ్డువచ్చిన వారిపై దాడిచేస్తూ భయభ్రాంతులకు గురిచేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# ముస్లిం సోదరులకు పవిత్ర రంజాన్ శుభాకాంక్షలు- రాయల నాగేశ్వరరావు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్



**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

ముస్లిం సోదర సోదరీమణులందరికి రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పవిత్ర రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈద్-ఉల్-ఫితర్ వేడుకలను రాష్ట్రంలోని ముస్లింలందరూ ఆనందంగా జరుపుకుని అల్లా దీవెనలను అందుకోవాలని ఆకాంక్షించారు. నెల రోజుల కఠిన ఉపవాస దీక్షల అనంతరం జరుపుకునే రంజాన్ పండుగను ముస్లిం సోదరులు తమ కుటుంబ సభ్యులు బంధు మిత్రులతో సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

# ముస్లిం సోదరులకు పవిత్ర రంజాన్ శుభాకాంక్షలు-నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి :**

ముస్లిం సోదర నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పవిత్ర రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈద్-ఉల్-ఫితర్ వేడుకల ను నకిరేకల్ నియోజకవర్గం ముస్లింల ందరూ ఆనందంగా జరుపుకుని అల్లా దీవెనలను అందుకోవాలని ఆకాంక్షించారు. నెల రోజుల కఠిన ఉపవాస దీక్షల అనంతరం జరుపుకునే రంజాన్ పండుగను ముస్లిం సోదరులు తమ కుటుంబ సభ్యులు బంధుమిత్రులతో సంతోషంగా జరుపు కోవాలని ఆకాంక్షించారు.



# రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ యస్ వెంకట్రావు




**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

జిల్లా ప్రజలకు రంజాన్ పండగ శుభాకాంక్షలు తెలిపారు. నెలవంక రాకతో ప్రారంభమైన రంజాన్ మాసం మళ్లీ నెలవంక దర్శనంతో ముగుస్తుందని అన్నారు. నెల రోజులు పాటు ముస్లింలు రోజా పాటిస్తారని, దాతృత్వం, ధార్మిక చింతనే పవిత్ర రంజాన్ మాసమని ఆయన తెలిపారు. ముస్లింల పవిత్ర గ్రంథం ఖురాన్ అవతరించిన రంజాన్ మాసమును ముస్లింలు ఎంతో పవిత్రంగా భావిస్తారని ఈ పవిత్ర మాసంలో ఉపవాస దీక్షలు, ఆధ్యాత్మిక చింతన, దాన ధర్మాలు చేస్తారన్నారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు. భక్తి శ్రద్ధలతో ముస్లిం ప్రజలు పండుగను ఘనంగా జరుపుకోవాలని ఆయన తెలిపారు.

# రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

జిల్లా ప్రజలకు రంజాన్ పండగ శుభాకాంక్షలు తెలిపారు. నెలవంక రాకతో ప్రారంభమైన రంజాన్ మాసం మళ్లీ నెలవంక దర్శనంతో ముగుస్తుందని అన్నారు. నెల రోజులు పాటు ముస్లింలు రోజా పాటిస్తారని, దాతృత్వం, ధార్మిక చింతనే పవిత్ర రంజాన్ మాసమని ఆయన తెలిపారు. ముస్లింల పవిత్ర గ్రంథం ఖురాన్ అవతరించిన రంజాన్ మాసమును ముస్లింలు ఎంతో పవిత్రంగా భావిస్తారని ఈ పవిత్ర మాసంలో ఉపవాస దీక్షలు, ఆధ్యాత్మిక చింతన, దాన ధర్మాలు చేస్తారన్నారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు. భక్తి శ్రద్ధలతో ముస్లిం ప్రజలు పండుగను ఘనంగా జరుపుకోవాలని ఆయన తెలిపారు.



# ముస్లింలకు నామ రంజాన్ శుభాకాంక్షలు

**-ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలి**

**-పంటలు సమృద్ధిగా పండి, రైతులు ఆనందంగా జీవించాలి**

**-రంజాన్‌తో అద్భుత సందేశం**

**-బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం పార్లమెంటరీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు**



**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ముస్లిం సోదరులందరికీ బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం పార్లమెంటరీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు బుధవారం ఒక ప్రకటనలో పవిత్ర రంజాన్ ( ఈద్ - ఉల్ - ఫితర్ ) పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఉపవాస దీక్ష మనిషిలో త్యాగం కరుణ సానుభూతి ప్రేమను పెంచి సర్వ పాపాలు తొలగిపోయేలా చేస్తుందని నమ్ముతారని అన్నారు. రంజాన్ ఉపవాస దీక్షల ద్వారా పరిఢవిల్లిన క్రమశిక్షణ పరోకారం సోదరతత్వం దైవభక్తి ఆధ్యాత్మిక చింతన స్ఫూర్తితో ఈద్ -ఉల్ -ఫితర్ పర్వదిన వేడుకలను కుటుంబ సభ్యులు బంధు మిత్రులతో కలిసి సంతోషంగా జరుపు కోవాలన్నారు.అల్లా దీవెనలతో తెలంగాణ రాష్ట్రం ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.మంచి వర్షాలు పడి, రైతులు సమృద్ధిగా పంటలు పండేలా వారిని ఆశీర్వదించాలని నామ ఆకాంక్షించారు. అల్లా అందరి జీవితాల్లో ఆనందాలు నింపి,వారి ఆశలు నెరవేర్చాలని అన్నారు. పవిత్ర రంజాన్ మాసం ఓ అద్భుత ప్రయాణమని అందులో ఈద్ - ఉల్ - ఫితర్ ఓ అద్భుత ఘట్టమన్నారు. రంజాన్ అంటే క్షమాపణ కోరడానికి మరో అవకాశమన్నారు. అల్లా ఆశీస్సులు అనుగ్రహం ఎల్లవేళలా సదా అందరిపై ఉండి ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నింపాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. ప్రతి ఒక్కరికి శాంతి శ్రేయస్సును ప్రసాదించాలన్నారు. జీవితంలో ఎదురయ్యే ప్రతి కష్టాన్ని అధిగమించే శక్తి అల్లా ఇవ్వాలని అన్నారు. ప్రేమ దయ సహనం సంతోషాల కలయికే రంజాన్ మాసమని నామ అన్నారు.లోకంలో ఎంతో మంది అభాగ్యులు నిరుపేదలు ఆకలితో అలమటిస్తూ దుర్భరమైన జీవితాలను వెల్లబుచ్చుతున్న వారి కోసం మానవత్వంతో విధిగా తమ సంపాదనలో కొంత దానం చేయడం ద్వారా ముక్తి శుభ ఫలితాలు లభిస్తాయని పవిత్ర ఖురాన్ స్పష్టం చేస్తుందని అన్నారు. మానవీయ విలువలను తెలియజేసే పవిత్ర ఖురాన్‌ను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకుని, చదవాలని వినాలని నామ అన్నారు. అల్లాపై విశ్వాసం ఉంచి,స్వచ్ఛమైన మనసుతో ఉపవాసం చేయడం ద్వారా నిర్దేశిత లక్ష్యం ఫలిస్తుందనే విశ్వాసం ఉందని అన్నారు. ఈ కొత్త సంవత్సరంలో అల్లా దీవెనలతో ప్రతి ఒక్కరూ కొత్త లక్ష్యాలను నిర్దేశించుకుని, అన్ని విధాలా అభివృద్ధిని సాధించాలని ఆకాంక్షించారు. వారికి అల్లా అన్ని విధాలా అండగా ఉండి వారిని ముందుకు నడిపించాలన్నారు. పవిత్ర రంజాన్ పండుగ వెనుక అద్భుతమైన సందేశం దాగి ఉందని అన్నారు. ప్రపంచ మానవాళికి మంచి చేసే ఉద్దేశం ఉందన్నారు. ఇది క్రమశిక్షణను, దాతృత్వాన్ని, ధార్మిక చింతనను ప్రజలకు బోధిస్తుందన్నారు. ఖురాన్ పఠనంతో మనస్సు శరీరం ఆత్మ అన్నీ పరిశుద్ధమవు తాయని చెప్పారు. పవిత్ర గ్రంథమైన ఖురాన్ ఈ మాసంలోనే ఆవిర్భవిం చిందన్నారు. అందుకే ఈ మాసమంటే ముస్లింలకు అత్యంత ప్రవిత్రమైనదిగా భావిస్తారని అన్నారు. దివ్య ఖురాన్ మానవుడు ఎలా బతకాలి? ఎలా బతకవద్దనే విషయాలను చాలా స్పష్టంగా చెప్పడం జరిగిందన్నారు. వరాల మాసంగా రంజాన్‌ను పేర్కొంటారని, జీవితాన్ని, జీవిత గమనాన్ని పవిత్రంగా మార్చి మనసుకు ప్రశాంతత ఇచ్చేదే రంజాన్ అని అన్నారు. మనసులోనే స్వర్గం అనుభూతిని కలిగించేది రంజాన్ నెల అని నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు.

## భువనగిరి గడ్డ పై గులాబీ జెండా ఎగరడం ఖాయం...

**బిజేపి, కాంగ్రెస్ పార్టీలను ప్రజలు నమ్మే స్థితిలో లేరు...**

**కేసీఆర్ పాలనలో రైతులు సంతోషంగా ఉన్నారు...**

**కాంగ్రెస్ పాలనలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు...**

**క్యామ మల్లేశం భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి...**



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లాలోని ఉషోదయ ఫంక్షన్ హాల్ లో బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథులుగా భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేశం పాల్గొని మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో రైతులు సంతోషంగా ఉన్నారని, ఎండాకాలంలో కూడా కాలువల ద్వారా ప్రతి పంటకు నీరు అందించిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వందే అన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక నీరు వదలకుండా రైతులను తీవ్ర ఇబ్బంది పెడుతున్నారని, పంటలన్నీ ఎండిపోతున్న కాంగ్రెస్ ప్రభుత్వం సోది లేదని మండిపడ్డారు. బిజెపిని కూడా నమ్మేస్థితిలో ప్రజలు లేరని అన్నారు. ప్రతి ఒక్కరు పార్టీ కోసం పని చేసి భువనగిరి గడ్డమీద బిఆర్ఎస్ జెండా ఎగరేవేయాలని భువనగిరి బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నన్ను బారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. మండలంలోని ప్రతి కార్యకర్తకు అందుబాటులో ఉంటూ పార్టీ కోసం నిరంతరం కృషి చేస్తా, ఎవరికి ఏ ఆపద వచ్చినా అండగా ఉంటానని కార్యకర్తలు అధైర్య పడకుండా భువనగిరి ఎంపీ సీటు గెలుపే లక్ష్యంగా పనిచేయాలి... రానున్నది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని కార్యకర్తలు నిరుత్సాహ పడకుండా పార్టీ కోసం పనిచేయాలి...కష్టకాలంలో పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలను కడుపులో పెట్టుకుని చూసుకుంటానాని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మల్లేశం, మాజీ మంత్రివర్యులు పొన్నాల లక్ష్మయ్య, మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సిద్ధి లింగం జడ్పీ చైర్పర్సన్ గిరబోయిన భాగ్యలక్ష్మి, మున్సిపల్ చైర్మన్ పోకల జమున, ఎంపీపీలు, జెడ్పిటిసిలు, పి ఎస్ ఎస్ చైర్మన్లు, మున్సిపల్ కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, తిప్పారపు విజయ్, సోషల్ మీడియా ఇన్చార్జి రాజు,ఇర్రి రమణారెడ్డి, బండ యాదగిరి రెడ్డి, పసుల ఏబేలు, చంద్రారెడ్డి, చల్ల శ్రీనివాస్ రెడ్డి, ఈదులకంటి ప్రతాప్ రెడ్డి, సీనియర్ నాయకులు, జనగామ నియోజకవర్గం ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## అంగన్వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి...ఎం. స్వరాజ్యం

**యాదాద్రి భువనగిరి, అక్షిత ప్రతినిధి :**

అంగన్వాడీ కేంద్రాలను పిల్లలు, తల్లులు సద్వినియోగం చేసుకుని ఆరోగ్యంగా ఉండాలని భువనగిరి సీ డీ పీ ఓ ఎం. స్వరాజ్యం కోరారు. బుధవారం భువనగిరి పట్టణంలోని అంబేద్కర్ నగర్, అర్బన్ కాలనీల్లో జరిగిన " ఈ సీ సీ డే" కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అనంతరం 3౦,4౦ పిల్లలకు ప్రోగ్రెస్ కార్డు లు అందజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ కే. పద్మ అంగన్వాడీ టీచర్లు కే. సునీత, సీ ఎచ్ రూప , అంబేద్కర్ నగర్, అర్బన్ కాలనీ తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.




## ముస్లిం ప్రజలందరికీ పవిత్ర రంజాన్ పండుగ శుభాకాంక్షలు-మాజీ మంత్రి పువ్వాడ

**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

ముస్లిం సోదర సోదరీమణులందరికి మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ బుధవారం ఒక ప్రకటన ద్వారా రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.అన్ని సేవలకు మించి మానవ సేవ అత్యున్నతమైనదని చాటి చెప్పే రంజాన్ పండుగ లౌకిక వాదానికి మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని ఆయన అన్నారు.గంగా జమునా తెహజీబ్‌కు తెలంగాణ రాష్ట్రం ప్రతీకగా నిలిచిందన్నారు. ఈద్- ఉల్- ఫితర్ వేడుకలను రాష్ట్రంలోని ముస్లింలందరూ ఆనందంగా జరుపుకొని అల్లా దీవెనలను అందుకోవాలని ఆకాంక్షించారు.నెల రోజుల పాటు కఠిన ఉపవాస దీక్షల అనంతరం జరుపుకునే రంజాన్ పండుగను ముస్లింలు తమ కుటుంబ సభ్యులు బంధు మిత్రులందరితో ఇంటిల్లిపాది సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.



# ఉద్యోగుల ఆత్మ గౌరవం కాపాడటం కోసం పనిచేస్తున్నాం

## –తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు






**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఉద్యోగుల ఆత్మ గౌరవం కాపాడటం కోసం ప్రస్తుత ఉద్యోగ సంఘాల నాయకత్వం పనిచేస్తుందని తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు అన్నారు. నిన్న టిజీవో భవన్లో ఖమ్మం జిల్లా టీజీవో ప్రధాన కార్యదర్శి మోదుగు వేలాద్రి ఆధ్వర్యంలో మీడీయా సమావేశంలో నిర్వహించారు. ఈ సంధర్భంగా ఏలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉంది కాబట్టి ఉద్యోగుల సమస్యలపై తీసుకున్న కార్యాచరణ కొంత వేగం తగ్గింది. తప్ప సమస్యలపై తమ ప్రాతినిధ్యం నిరంతరం కొనసాగుతుంది అని తెలిపారు. ఉద్యోగుల సమస్యలపై నిన్నటి దాకా నాయకులు గా చలామణి అయిన వారు తమ స్వార్ధ ప్రయోజనాలకు వాడుకుని ఉద్యోగుల సమస్యలను గాలికి వదిలేసి నేడు మాట్లాడటం సిగ్గుచేటు అని తెలిపారు. బకాయిపడిన డిఏలు 1 -7- 2022 నాటికి 6,40,000 మంది ఉద్యోగులకు 2500 కోట్లు రెండవ డి ఏ 01-01-2023 నాటికి 1800 వందల కోట్లు 1 -7 -2023 నాటికి 1100 కోట్లు మొత్తం 5400 కోట్లు ఉద్యోగులకు అందాలని నాలుగవ డిఏ పిఆర్సి లో కలుస్తుంది. కాబట్టి వీటన్నింటినీ దశలవారీగా ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత సాధించుకుంటామని తెలిపారు. ముఖ్యంగా నగదుతో సంబంధంలేని సమస్యలు చాలా ఉన్నాయి. మొదటిది 317 జీవో అందులో భార్యాభర్తలు తల ఒకచోట పనిచేస్తూ ఉన్నారు. కనీస మానవత్వం లేకుండా 317 జీవో తో ప్రభావితం అయిన ఉద్యోగులకు కౌన్సిలింగ్ కూడా నిర్వహి ంచకుండా ఎక్కడో సంగారెడ్డి వారిని భద్రాచలంలో సత్తుపల్లిలో అత్యంత దూరంగా పోస్టింగ్లు ఇవ్వడం తో వారి మనోవేదన అరణ్య రోదన అయిందన్నారు. ఈ విషయమై ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీకి సమస్యలు అన్నీ కూడా వివరించడం జరిగింది. రాష్ట్ర ఏర్పాటు తర్వాత ఏపీ నుండి 10 సంవత్సరాల తర్వాత నాలుగో తరగతి ఉద్యోగులను తెలంగాణకు తీసుకువచ్చిన ఘనత ప్రస్తుత టీజీవో నాయకత్వానికి చెందుతుందన్నారు. ఉద్యోగులను అవమాని ంచడం అనేది గత పది సంవత్సరాలుగా చూసాము ఆ పరిస్థితులు మారడం కోసం ఉద్యోగుల ఆత్మ గౌరవం కాపాడటం కోసం ప్రస్తుత ఉద్యోగ సంఘాల నాయకత్వం పనిచేస్తుందని తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖకు చెందిన 142 జీవోను పుఃన సమీక్షించాలి అని మధ్యంతర భృతిని ఐదు శాతం నుండి 20 శాతం వరకు పెంచాలని ఎన్నికల కోడ్ ముగియగానే సాధారణ బదిలీలను కౌన్సిలింగ్ పద్ధతిలో నిర్వహించాలని జిల్లాస్థాయి డివిజన్ స్థాయి మండల స్థాయి అధికారుల పట్ల అవమానకరంగా అనుచితంగా ప్రవర్తిస్తున్న కొంతమంది జిల్లా కలెక్టర్ల పైన తగు చర్యలు తీసుకోవాలన్నారు. 2024 మార్చి 31వ తేదీ లోపు పెండింగ్ లో ఉన్న అన్ని బిల్లులు రీ షెడ్యూల్ చేయాలని టీజీవో రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు అన్నారు. ఈ కార్యక్రమంలో టిజిఓ మహిళా నాయకురాలు సుధారాణి విజయలక్ష్మి డిపి గణేష్ సతీష్ మోదుగు వెంకటేశ్వర్లు పి వీరస్వామి ఎన్వీ కృష్ణారావు పుష్ప రాజ్ వి రమేష్ సంజీవరెడ్డి నాగేశ్వరరావు రమణ మరియు టీఎన్జీవో నాయకులు కొణిదల శ్రీనివాసరావు గుంటుపల్లి శ్రీనివాసరావు గంగవరపు బాలకృష్ణ జైపాల్ దుర్గాప్రసాద్ తాళ్లూరు శ్రీకాంత్ వెంకట్రావు రాజకుమార్ భీముడు తేజావత్ శ్రీనివాస్ విజయ్ గోపయ్య డ్రైవర్ల సంఘం నుండి ఎండి హకీమ్ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం నుండి దిక్కు నాయక్ అస్మత్ బేగ్ తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు జగదీష్ రెడ్డి

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

సూర్యాపేట మాజీ మంత్రివర్యులు సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి సూర్యాపేటనియోజకవర్గ ముస్లిం సోదర, సోదరీమణులందరికీ పవిత్ర రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అంకురీత దీక్ష, ధార్మిక చింతనలతో ముస్లింలంతా నెల రోజులపాటు దీక్షలు చేపట్టారని అన్నారు. జీవితంలో ఎదురయ్యే ప్రతి కష్టాన్ని అధిగమించే శక్తిని అల్లా మీకు ప్రసాదించాలని కోరారు. క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయిక పవిత్ర రంజాన్ మాసం అని అన్నారు. అల్లా దీవెనలు ఎల్లవేళలా ఉండాలని, అందరిని చల్లగా చూడాలని, సుఖసంతోషాలు మీ ఇంట నిత్యం నెలవుండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. పేర్కొన్నారు. పవిత్ర రంజాన్ పండుగను ముస్లింలంతా కుటుంబ సభ్యులతో కలిసి ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి. ఆకాంక్షించారు.



# మృతునికి నివాళులర్పించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



**పాలకుర్తి అక్షిత ప్రతినిధి**

దేవరుప్పుల మండలం కోలుకొండ గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోతి ఉప్పలయ్య అనారోగ్యంతో మరణించగా బుధవారం నాడు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి వెంట బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి ఉన్నారు.

# ఈదుల్ ఫిత్ర్ కోసం ఈద్ గాహ్ సిద్ధం



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ మండలం, పట్టణంలోని 3 ఈద్ గాహ్ లలో గురువారం నమాజ్ ఈదుల్ ఫిత్ర్ కోసం సిద్ధం చేశారు. మిర్యాలగూడ మండలంలోని అవంతిపురంలో నిర్వహణ బాధ్యులు ఏర్పాట్లు చేశారు. అదేవిధంగా టీక్యాతండాలోని ఈద్ గాహ్ లో బాధ్యులు ఏర్పాటు చేస్తున్నారు. మిర్యాలగూడ పట్టణంలోని బంగారుగడ్డ ఈద్ గాహ్ లో ఈ సారి మునిసిపల్ నిధులతో చదును చేసి, ఈద్ గా గోడకు సున్నం వేశారు. ఈ పనులను మాత్రం మునిసిపల్ అధికారులు చేపట్టారు. ఆయా ఈద్ గాహ్ లలో షామియానాలా ఏర్పాట్లు, తాగు నీటి సౌకర్యాలు నిర్వాహకులు కల్పించారు.



# చలివేంద్రాన్ని ప్రారంభించిన ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్...

**మేడ్చల్, అక్షిత బ్యూరో :**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం షాపూర్ నగర్ హమాలి సంఘం కార్మికులు షాపూర్ నగర్ అడ్డ వద్ద ఏర్పాటు చేసిన చేసిన చలివేంద్రాన్ని బుధవారం. ఏఐటీయూసీ ,సీఐటీయూ నాయకులతో కలిసి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా. మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కార్మికులే కలిసి ఎండాకాలంలో ప్రజల దాహార్తి తీర్చడానికి స్వచ్ఛందంగా చలివేంద్రాన్ని ఏర్పాటు చెయ్యడం మంచి పనని ఇలాగే అందరు కలిసి మెలిసి ఒకరికొకరు సహకరించుకోవడం వల్ల మంచి వాతావరణం ఏర్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీ యూసీ రాష్ట్ర అధ్యక్షుడు యూసుఫ్, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్, సీపీఎం కార్యదర్శి లక్ష్మణ్ మాట్లాడుతూ హమాలి కార్మికులు ఒక కుటుంబంగా జీవిస్తూ,తమ సంపాదనలో చేతనైనంత సహాయం ఇతరులకు చెయ్యడం ఒక గొప్ప విషయం అని ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం చేసి ఆపదలో ఉన్నవారికి సహాయం చెయ్యడానికి సిద్ధంగా ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు స్వామి, సీఐటీయూ నాయకులు దేవదానం,ఏఐటీయూసీ కార్యదర్శి శ్రీనివాస్, డీ వై ఎఫ్ ఐ నాయకులు అంజయ్య, ఏఐటీయూసీ,సీఐటీయూ నాయకులు





నర్సింహారెడ్డి, మహేందర్, శ్రీనివాస్, జార్జ్, చంద్రమౌళి,మహేందర్, గురప్ప, యాగంటి,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు...

# కౌన్సిలర్. జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్సీ..



**మేడ్చల్, అక్షిత బ్యూరో**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ పురపాలక పరిది దుండిగల్ తాండా టూ లో బుధవారం. కౌన్సిలర్ శంకర్ చౌహాన్ నాయక్ పుట్టినరోజు వేడుకలకు ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజు హాజరై శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ కుటుంబ సభ్యులు, అభిమానులు పాల్గొన్నారు...

# నిరుపేద ముస్లిం లకు రైస్ బ్యాగులను రంజాన్ కానుకగా ఇచ్చిన జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఇమ్మడి సోమనర్సయ్య

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

ముస్లిం లు జరుపుకునే అతిపెద్ద పండుగ రంజాన్ సందర్భంగా సూర్యాపేట జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఇమ్మడి సోమనర్సయ్య నిరుపేద ముస్లిం కుటుంబాలకు రైస్ బ్యాగులను రంజాన్ కానుకగా సహాయం చేయడంతో ఆవాజ్ సూర్యాపేట జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శి షేక్ జహంగీర్ బుధవారం నాడు



స్థానిక 40 వ వార్డు చంద్రన్నకుంట మసీదు సమీపంలోని తన నివాసంలో 80 మంది పేద ముస్లింలకు రైస్ బ్యాగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా షేక్ జహంగీర్ మాట్లాడుతూ తాము అడిగిన వెంటనే పేద ముస్లింలకు బియ్యం ఇచ్చిన ఇమ్మడి సోమనర్సయ్య కు ధన్యవాదములు తెలియజేశారు. రంజాన్ మాసంలో సేవా కార్యక్రమాలు చేసే వారికి అల్లాదీవెనలు వుంటాయని అన్నారు. తమకు సహకరించిన జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు మీలా వంశికి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో షేక్ సైదులు, అబ్దుల్ అజీజ్, సయ్యద్ షాకేత్, ముస్లిం మహిళలు పాల్గొన్నారు.

# చలివేంద్రాన్ని ప్రారంభించిన కోడూరు శివకుమార్ గౌడ్...



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని కొన్నే గ్రామంలో ప్రజలు మరియు ప్రయాణికుల దాహార్తి తీర్చేందుకు కొన్నే గ్రామంలో చలివేంద్రాన్ని ప్రారంభించిన కోడూరు శివకుమార్ గౌడ్... అనంతరం విలేకరులతో మాట్లాడుతూ రోజురోజుకు పెరుగుతున్న ఎండ తీవ్రతను తట్టుకోలేకపోతున్నారని, మండల కేంద్రానికి వెళ్లే చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా దాహార్తిని. తీర్చేందుకు ఈ చలివేంద్రం ఎంతో దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి మల్ల సిద్ధిరాములు, బిఆర్స్ గ్రామ శాఖ అధ్యక్షులు సిద్ధారెడ్డి, కురమ్ వెంకటయ్య, చెవిటి శ్రీకాంత్, ఇటికాల అభినయ్, ఎంటే శ్రీనివాస్, యట కనకరాజు, తేలు కిష్టయ్య, అంబాల ఎల్లయ్య, కందుకూరి రరాజు, దితరులు పాల్గొన్నారు.

# చామల కిరణ్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలి..దామెర మాజీ సర్పంచ్ దామెర యాదగిరి

**నాంపల్లి, అక్షిత న్యూస్:**

భువనగిరి పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రతి ఒక్క కార్యకర్త అహర్నిశలు కష్టపడి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తామని దామెర గ్రామ మాజీ సర్పంచ్ దామెర యాదగిరి ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా మునుగోడు నియోజకవర్గం ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇస్తే వెనుకబడిన మునుగోడు నియోజకవర్గం ప్రతి మారుమూల గ్రామాలు కూడా మరింత అభివృద్ధి చెందుతాయని ప్రతి గ్రామానికి రోడ్లు డ్రైనేజీలు మంచినీటి వసతులు మరెన్నో అభివృద్ధి పనులు చేపడతారని రాజగోపాల్ రెడ్డి ప్రతి కార్యకర్తకు అండదండగా ప్రతిక్షణం ప్రజల మధ్యలో ఉంటూ సుశీలమ్మ ఫౌండేషన్ ద్వారా మహిళలకు కుట్టు మిషన్లు నేర్పించడం వృద్ధులకు అనాధలకు ఎన్నో విధాలుగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ఆయన పని చేస్తున్నారు.అని ఆయన అన్నారు.



# ఈద్గాలను సందర్శించిన సిపి

**వరంగల్, అక్షిత బ్యూరో:**

రంజాన్ పర్వదిన వేళ ముస్లిం సోదరులు ప్రార్ధనలు నిర్వహించుకునే మాట్టేవాడ, హనుమకొండ బొక్కల గడ్డ ఈద్గాలను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా స్థానిక పోలీస్ అధికారులతో కల్సి ఈద్గాలను సందర్శించారు. ఈ సందర్భంగా ప్రార్ధన సమయంలో పోలీస్ బందోబస్తూ ఏర్పాట్లను పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులతో సమీక్షా జరిపారు. ప్రశాంతమైన వాతావరణం లో ముస్లిం సోదరులు ప్రార్ధనలు జరుపుకునే విధంగా తగు పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాల్సింది పోలీస్ కమిషనర్ అధికారులకు ఆదేశించారు. పోలీస్ కమిషనర్ వెంట స్పెషల్ బ్రాంచ్, హనుమకొండ, వరంగల్, ట్రాఫిక్ ఏసీపీలు జితేందర్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, నందిరాం నాయక్, ఇన్స్ స్పెక్టర్లు శ్రీనివాస్,గోపి, సతీష్, శ్రీధర్ తో పాటు ఎస్. ఐలు పాల్గొన్నారు.

# కార్బైడ్ రహిత మామిడి మేళ ప్రారంభం

## -ముఖ్య అతిథి పద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవి రామయ్య



**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లాలోని కామేపల్లి మండలం గోవింద్రాల గ్రామానికి చెందిన ఆదర్శ రైతు బానోతు లక్ష్మణ్ నాయక్ ఆధ్వర్యంలో ఖమ్మం నగరం పెవిలియన్ గ్రౌండ్ లో కార్బైడ్ రహిత మామిడి మేళ ద్వారా ఖమ్మం నగర ప్రజలకు వివిధ రకాల మామిడిపళ్ళను సరసమైన ధరలకు అందజేస్తున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పద్మ శ్రీ అవార్డు గ్రహీత వనజీవి రామయ్య పాల్గొని ప్రారంభించారు.కార్బైడ్ రహిత మామిడి పండ్లను తినండి ఆరోగ్యానికి కాపాడుకోండి అని సందేశాన్ని ఇచ్చారు.ఈ సందర్భంగా ఆదర్శ రైతు బానోతు లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ 2013 సంవత్సరంలో ఉన్న కలెక్టర్ సిద్ధార్థ జైన్ మరియు మంత్రి రామ్ రెడ్డి వెంకట్ రెడ్డి హయాంలో ప్రారంభించామని ఆ నాట్ నుండి ఈ నాటి వరకు ప్రజల ఆదరణతో 12 సంవత్సరాలు పూర్తి చేసుకుందని తెలియపరిచారు.ఎలాంటి రసాయనిక పదార్థాలు వాడకుండా ట్రైలలో రైఫినింగ్ చాంబర్ ద్వారా ఈ మామిడి పండ్లను పండించి అమ్ముతున్నామని మా దగ్గర చిన్న రసం మామిడి పండ్లు బంగినపల్లి పండ్లు చెరుకు రసం దశేరి హిమాయత్ పెద్దరసం సువర్ణరేఖ ఆల్ ఫన్ సో మల్లిక పచ్చడి మామిడికాయలు తెల్ల గులాబీ జలాలు నీలం వంటి మరెన్నో నాటు రకాల మామిడి పళ్ళు లభిస్తాయి అని అతి తక్కువ ధరలకే వినియోగదారుల సంతృప్తి వారి అభిరుచి మేరకు అన్ని రకాల మామిడిపళ్ళను అందుబాటులో ఉన్నాయన్నారు.10కేజీలు కొన్నవారికి 1 కేజీ (ఫ్రీ) ఉచితమని సుమారుగా 45 రోజులు అందుబాటులో ఉంటామన్నారు.ఈ సంవత్సరం కాపు తక్కువగా ఉన్నందువలన కావున ప్రజలు త్వరపడి కొని మధురమైన మామిడిపండ్ల రకాలను ఆస్వాదించండి అంటూ ఉత్తమ ఆదర్శ రైతు బానోత్ లక్ష్మణ్ నాయక్ మామిడి ప్రియులకు ఆహ్వానం పలికారు.మరిన్ని వివరాలకు ఈ క్రింది నెంబర్ ను 9908848371 సంప్రదించవలసినదిగా కోరారు.

# ఖమ్మం జిల్లా ప్రజలందరికీ రంజాన్ పండుగ శుభాకాంక్షలు

## -ఎంపీజే జిల్లా అధ్యక్షుడు షేక్ ఖాసీం

**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**



పవిత్ర రంజాన్ శుభ సందర్భంగా ఎంపీజే జిల్లా అధ్యక్షుడు షేక్ ఖాసిం ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలందరికీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పవిత్ర ఖురాన్ ఈ మాసంలోనే అవతరించింది కాబట్టి ఈ నెల రోజులు ఉపవాసాలు ఉన్న సోదర సోదరీమణులపై అల్లాహ్ కృప తప్పనిసరిగా ఉంటుందన్నారు.పేదలకు 2.5 శాతం చొప్పున ప్రతి ధనిక ముస్లిం జకాత్ ఇవ్వాలని దివ్య గ్రంథం బోధిస్తుందని దానితో పేద ముస్లింలు సైతం సంతోషంతో పండుగ జరుపుకుంటారని అన్నారు. ఈ విధంగా ఎంతో పవిత్రమైన ఈ రంజాన్ పండుగ సమాజంలో శాంతి సంతోషాలలో కులమతాలకతీతంగా ప్రతి ఒక్కరినీ భాగస్వామ్యులను చేయాలని సృష్టికర్తను కోరుకుంటు న్నట్లు తెలిపారు.

# నకిరేకల్ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులను పట్టించుకోని డాక్టర్లు

## కావలసినంత సిబ్బంది ఉన్న ఆయాలతో అటెండర్ లతో వైద్యం

## పేషంట్లకు కూర్చోబెట్టి నిలబెట్టి ఇంజక్షన్లు గ్లూకోజులు

## ఇదేంటి అని ప్రశ్నిస్తే పేషంట్లతో గొడవలకు దిగుతున్న వైనం

## మమ్మల్ని ప్రశ్నిస్తే మీకే కష్టం, డాక్టర్లు ఎవరు రారు అంటూ బెదిరింపులు

## చర్యలు తీసుకోకుండా చోద్యం

## చూస్తున్న పై అధికారులు



**నల్గొండ అక్షిత బ్యూరో**

నల్గొండ జిల్లా నకిరేకల్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి లో వైద్యుల తీరు రోగులకు ఇబ్బందిగా మారింది. రోగులను మనిషిలాగా చూడని సిబ్బంది ఈ ఆసుపత్రిలో పనిచేస్తున్నారు. హాస్పిటల్కు కావలసినంత సిబ్బందితో పాటు అదనపు సిబ్బంది కూడా ఉన్నప్పటికీ ఆసుపత్రిలో పనిచేసే ఆయా అటెండర్ వాచ్మెన్లతోనే పేషెంట్లకు ఇంజక్షన్స్ ఇవ్వడం గ్లూకోజులు పెట్టడం ఈ ఆస్పత్రిలో సదా మామూలే. కనీసం పేషంట్లను చెయ్యి పట్టుకొని చూడని పరిస్థితి ఇక్కడ నెలకొన్నది. ఆసుపత్రికి వచ్చిన పేషెంట్లను కూర్చోబెట్టి ఇంజక్షన్లు వేస్తూ గ్లూకోజులు పెడుతున్నారు. ఇదేంటి అని ప్రశ్నించిన పేషంట్ల మీదికి డాక్టర్లు గొడవలకు దిగుతున్నారు. ఇలా మమ్ముల్ని ప్రశ్నిస్తే మేము హాస్పిటల్ కు రాము మీకే కష్టం అంటూ పేషెంట్లను భయపెడుతున్నారు. ఇన్ పేషెంట్ పరిస్థితి మరింత దారుణంగా ఉంది డాక్టర్లు ఎప్పుడు వస్తారు ఎప్పుడు చూస్తారో తెలియక ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొన్నది. డాక్టర్ల తీరుతో పేషెంట్లు అవస్థలు ఎదుర్కొంటున్నారు ఇక్కడ జరుగుతున్న తతంగం అంతా పై అధికారులకు తెలిసిన్నప్పటికీ చర్యలు చేపట్టలేకపోతున్నారు ప్రభుత్వం వెంటనే స్పందించి నకరేకల్ ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుల సిబ్బంది తీరు మార్చాలని వారు కోరుచున్నారు.




# వడ దెబ్బ ప్రమాదకరం... జాగ్రత్తలతోనే నివారణ సాధ్యం-జిల్లా కలెక్టర్ విపి గౌతమ్

**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

వడ దెబ్బ ప్రమాదకరమని జాగ్రత్తలతోనే నివారణ సాధ్యమని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ అన్నారు.బుధవారం కలెక్టరేట్లో జరిగిన కార్యక్రమంలో వడదెబ్బ నుంచి రక్షించుకుందాం అనే ప్రచార పోస్టర్ కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి జాగ్రత్తలు తప్పనిసరని పేర్కొన్నారు. చిన్న పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరు ఎండ వేడి నుంచి రక్షణ పొందాలన్నారు.కనీస జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పట్టణాలు గ్రామాల్లో జరిగే ప్రభుత్వ కార్యక్రమాల్లో స్థానిక ప్రజలను వేసవి జాగ్రత్తలపై అవగాహన పరచాలని అధికారులను సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు.ఈ ఆవిష్కరణ లో అదనపు కలెక్టర్స్ సత్యప్రసాద్ మధుసూదన్ నాయక్ శిక్షణ సహాయ కలెక్టర్ యువరాజ్డిఎఫ్ఓ సిధార్థ విక్రమ్ సింగ్ అదనపు డిసిపి ప్రసాదరావు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మాలతీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పూలే జీవితం ఆదర్శ ప్రాయం

### కెఎన్ఎమ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జ్యోతిరావు బాపూలే జయంతి




**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

కెఎన్ఎమ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఒన్, టూ ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ డాక్టర్ బి.బిక్షమయ్య అధ్యక్షతన మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని ఘనంగా మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బిక్షమయ్య మాట్లాడుతూ జ్యోతిబాపూలే వర్ణాధిక్యతను నిరసిస్తూ అణగారిన వర్గాల అభివృద్ధికి కృషి చేసినాడని, మహిళల విద్య కోసం పరితపించారని, తన జీవితాన్ని బలహీన వర్గాల ప్రజల కోసం త్యాగం చేశారని, సాంఘిక దురాచారాలు, మూఢనమ్మకాల పైన పోరాటం చేశారన్నారుకార్యక్రమంలో ఈ.రామిరెడ్డి ఎన్ఎస్ఎస్ యూనిట్ ఒన్, టూ ప్రోగ్రాం ఆఫీసర్లు యన్ కోటయ్య, జె.నరేందర్ రెడ్డి, బోధన, బోధనేతర సిబ్బంది, ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# విలువ ఆధారిత ఉత్పత్తులపై శిక్షణ

**గరిడేపల్లి అక్షిత న్యూస్.**

కృషి విజ్ఞాన కేంద్రం – గడ్డిపల్లిలో షెడ్యూల్డ్ తెగల ఉపప్రణాళికలో భాగంగా షెడ్యూల్డ్ తెగలకు చెందిన మహిళలకు నిర్వహించిన చిరుదాన్యాలతో విలువ ఆధారిత ఉత్పత్తుల తయారి పై 3 రోజుల శిక్షణ ప్రారంభ కార్యక్రమంలో కె వి కె డైరెక్టర్ ఘంటా అమరేందర్ రెడ్డి మహిళలను ఉద్దేశించి చిరుధాన్యాలు యొక్క ప్రాముఖ్యతను తెలియసేసి మన ఆహారంలో చిరుధాన్యాలు ఉపయోగించటం వలన ఆరోగ్యం తో పాటు స్వయం ఉపాది పొందవచ్చని తెలిపారు. కె వి కె ఇన్చార్జి ప్రోగ్రాం కోఆర్డినేటర్ డి. నరేష్ మహిళలు గ్రూప్స్ గా ఏర్పడి ఇంటి దగ్గరే ఉండి చిరుధాన్యాలు తో విలువాదరిత ఉత్పత్తులను తయారు చేసుకుని మార్కెటింగ్ చేసుకోవడం ద్వారా ఉపాధి కల్గించుకోవచ్చని తెలియజేశారు. గృహ విజ్ఞాన శాస్త్రవేత్త శ్రీమతి ఎన్. సుగంధి చిరుధాన్యాల యొక్క పోషక విలువలను తెలియజేసి, వాటితో విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీ విధానం లో చిరుధాన్యాలు అయిన రాగులు, జొన్నలు, సజ్జలు, కొర్రలు మొదలైన వాటితో చేసుకొదగు రాగి లడ్డు, జొన్నమూరుకులు, చెక్కలు మరియు బేకరి ఉత్పత్తులపై ప్రాక్టికల్ సెషన్ నిర్వహిస్తున్నమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేవికే శాస్త్రవేత్తలు ఏ. కిరణ్ తొ పాటు గారకుంట తండా నుండి 30 మంది మహిళలు పాల్గొన్నారు.



# ఆరోగ్యాన్ని కాపాడుకొని దేశాభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలి

### ఏ . ప్రదీప్ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి







**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

ప్రతి ఒక్కరూ వ్యక్తిగత ఆరోగ్యాన్ని కాపాడుకొని, దేశాభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలని రామన్నపేట మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జూనియర్ సివిల్ జడ్జి ఏ. ప్రదీప్ అన్నారు. బుధవారం రామన్నపేట ఏరియా ఆసుపత్రికి లో మండల న్యాయ సేవాధికార సంస్థ ఆద్వర్యంలో జరిగిన ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడారు. వ్యాధి వచ్చాక చికిత్స చేయించుకోవడం కంటే వ్యాధి రాకుండా తీసుకునే జాగ్రత్తలే ముఖ్యమని ఆయన అన్నారు. కుటుంబ యజమాని అనారోగ్యంతో బాధపడుతుంటే ఆ కుటుంబం మొత్తం ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడి పోతుందని, తద్వారా దేశ పురోభివృద్ధి కూడా జరగదని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ దురలవాట్లను విడనాడి కుటుంబ అభివృద్ధికి, దేశాభివృద్ధికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ న్యాయ విజ్ఞాన సదస్సులో రామన్నపేట ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వీరన్న, రామన్నపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం డి మజీద్, సీనియర్ న్యాయవాదులు నరేందర్ రావు, జినుకుల ప్రభాకర్, ప్యానల్ అడ్వకేట్లు మామిడి వెంకట్ రెడ్డి, డేవిడ్, స్వామి, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ జగతయ్య, మొగిలయ్య, వైద్యులు డాక్టర్ శ్వేత ప్రియాంక, డాక్టర్ మాదవా చారి , డాక్టర్ అంఖిత, డాక్టర్ లింగా యాదవ్, డాక్టర్ ముఖిత్, నర్సింగ్ సూపరింటెండెంట్ విజయలక్ష్మి, పారా లీగల్ వాలంటీర్ కొడారి వెంకటేష్, న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది సాయిదీప్ , వైద్య సేవలకు వచ్చిన ప్రజలు పాల్గొన్నారు.

# శ్రీ రంగనాథ స్వామి దేవాలయంలో నిర్వహించిన ఉగాది ఉత్సవాలలో పాల్గొన్న పలువురు ప్రముఖులు

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి**

శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపన్ పల్లి గ్రామం లో గల శ్రీ రంగనాథ స్వామి దేవాలయంలో శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది పర్వదినం సందర్భంగా నిర్వహించిన ఉగాది ఉత్సవాలలో శేరిలింగంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ అరెకపూడి గాంధీ ,చేవెళ్ల మాజీ పార్లమెంటు సభ్యులు శ్రీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి ,బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,కాంటెస్టెడ్ ఎమ్మెల్యే ఎం. రవికుమార్ యాదవ్ ,చేవెళ్ల ఎంపీ డాక్టర్ జి. రంజిత్ రెడ్డి సతీమణి టీటీడీ బోర్డ్ మెంబర్ సీతా రంజిత్ రెడ్డి , మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ల తో కలిసి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి .గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఉగాది ఉత్సవాలలో భక్తులు, నాయకులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని, భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ శ్రీ క్రోధి నామ సంవత్సరంలో ప్రజలు సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు.మీ బిడ్డగా ఇప్పటికి గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గొప్పగా ఆశీర్వదించారు రాబోవు రోజుల్లో కూడా ఇలానే మీ అందరి ఆశీర్వాదం అందించాలని కోరుకుంటున్నానన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు,పలువురు ప్రముఖులు, సీనియర్ నాయకులు,డివిజన్ నాయకులు, బీజేపీ శ్రేణులు, భక్తులు,గోపనపల్లి గ్రామం వాసులు, మహిళలు,పిల్లలు, స్థానిక నేతలు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# కౌన్సిలర్ శంకర్ చౌహాన్ నాయక్. జన్మదిన వేడుకల్లో పాల్గొన్న బీఆర్ఎస్ నేత...

మేడ్చల్, అక్షిత బ్యూరో : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ పురపాలక పరిధి దుండిగల్ తాండా టూ లో బుధవారం. కౌన్సిలర్ శంకర్ నాయక్ పుట్టినరోజు సందర్భంగా వేడుకలకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ హాజరై శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మాదాస్ వెంకటేష్, జక్కుల క్రిష్ణ యాదవ్, గోపాల్ రెడ్డి, భారత్ కుమార్, మహేందర్ యాదవ్, సాయి యాదవ్, సీనియర్ నాయకులు సుధాకర్ రెడ్డి, కుంటి నాగరాజు, జక్కుల శ్రీనివాస్ యాదవ్, రంజిత్ రెడ్డి, మునిసిపల్ వైస్ ప్రెసిడెంట్ శామీర్ పేట రంగయ్య, వార్డు ప్రెసిడెంట్ అమర్ సింగ్, మరియు నాయకులు ప్రజాప్రతినిధులు, కుటుంబ సభ్యులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు..

